మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 20 అక్టోబరు 2024 పేజీలు 8

హృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# వైద్య శిబిరం ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో హృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన చిన్నపిల్లల గుండెవ్యాధుల ఉచిత వైద్యశిబిరా న్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరం లో స్టార్ ఆసుపత్రి కార్డియాలజిస్ట్ డా.సుమన్ వ్యాస్ చిన్న పిల్లలకు ఉచిత వైద్య శిబిరంలో 78 మంది పిల్లలకు గుండె వ్యాధులకు సంబంధించి స్క్రీనింగ్ చేసి పరీక్షలు నిర్వహించా రు. ఇందులో 20 మందికి తదుపరి చికిత్స అవసరమని గుర్తించారు. వీరికి హృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టార్ ఆసుపత్రి,హైద్రాబాద్‌లో ఉచితంగా వారికి ఉచితంగా అవసరమైన శాస్త్ర చికిత్సలు నిర్వహించ నున్నట్లు హృదయ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పద్మ,ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సంపత్ కుమార్ సింగ్,స్టార్ ఆసుపత్రి సీనియర్ మేనేజర్ పద్మాకర్,అసిస్టెంట్ మేనేజర్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే సీఎం కప్ 2024 లక్ష్యం
- జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ - టార్చ్ ర్యాలీ ప్రారభించిన కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడల్లో విద్యార్థులు, యువత రాణించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. శనివారం సి.యం. కప్ -2024 టార్చ్ ని సంగాల పార్క్ వద్ద వెలిగించి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, ఎస్పీ తోట శ్రీనివాస రావు, గద్వాల శాసనసభ్యులు కృష్ణ మోహన్ రెడ్డి తో కలిసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. టార్చ్ ర్యాలీ పెద్ద సంఖ్యలో హాజరైన యువత సంగాల పార్క్ నుండి గద్వాల కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె నుంచి ప్రపంచ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సీఎం కప్ 2024 పై అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా టార్చ్ ర్యాలీ నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ నుండి ఒలింపిక్స్ వంటి పోటీలకు క్రీడాకారులు ఎంపిక కావాలంటే గ్రామస్థాయిలోనే టాలెంట్‌ను గుర్తించడం అవసరమని పేర్కొన్నారు. సీఎం కప్ కార్యక్రమం ద్వారా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో మంచి నైపుణ్యత పొందిన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో, అంతర్ రాష్ట్రస్థాయిలో ఒలింపిక్స్‌లో వెళ్లే విధంగా ప్రోత్సహిస్తామన్నారు. క్రీడల్లో రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగంతోపాటు ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఇటీవల ఒలింపిక్స్ లో పాల్గొన్న నిఖిత జరీన్, టి20 క్రికెట్ వరల్డ్ కప్ విజేత మహమ్మద్ సిరాజ్ వంటి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం డిఎస్పీ స్థాయిలో నియామకాలు ఇవ్వడం జరిగిందన్నారు. క్రీడలు ఇప్పుడు కేవలం ఆటలు మాత్రమే కాకుండా, ఒక ప్రొఫెషనల్ కెరీర్ గా మారుతాయన్నారు. మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో, శారీరక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని, క్రీడలు వ్యక్తి ఎదుగుదలలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల వలన శారీరక ఆరోగ్యంతో పాటు, మానసికంగా దృఢంగా ఉంటామన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ క్రీడలు ఒక వ్యక్తి శారీరక ఆరోగ్యం, మానసిక దృఢత్వాన్ని మెరుగుపరుస్తుందని అన్నారు. క్రీడల్లో ప్రావీణ్యం ఉన్నవారికి పోలీస్ శాఖలో ప్రవేశించడం సులభం, ఎందుకంటే శారీరక ఆరోగ్యం, మానసిక బలాన్ని కలగలిపితేనే ఈ రంగంలో సవాళ్లను అధిగమించగలమని అన్నారు. సీఎం కప్ ద్వారా గ్రామస్థాయి నుంచి ఎంపికవుతున్న యువ క్రీడాకారులు, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గెలుపొందే అవకాశాలను పొందేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందన్నారు. గద్వాల శాసనసభ్యులు కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ

మిగతా 2లో

## పెండింగ్‌లో ఉన్న ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను తొందరుగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో శనివారం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోనీ ఆత్మకూరు రోడ్డుకు వెళ్ళేరహదారి పక్కన ఓ యజమాని తన ప్లాట్ రెగ్యులరైజేషన్ కోసం ఆన్ లైన్ లో చేసుకున్న దరఖాస్తు ను ఆ స్థలం వద్ద ఎల్‌ఆర్‌ఎస్ యాప్ ద్వారా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సదరు యజమాని ప్లాట్ కు ప్రధాన రహదారికి ఎంత మేర విస్తీర్ణం ఉందని పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ మూడు శాఖల అధికారులు సంయుక్తంగా ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలనకు క్షేత్రస్థాయికి వెళ్లాలన్నారు.ఏమైనా అభ్యంతరాలు ఉంటే నిలిపి వేయాలని తెలిపారు. అలాగే మహబూబ్ నగర్ కు వెళ్లే జాతీయ రహదారి పక్కన పలు ప్లాట్లకు సంబంధించి ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ ఎలా జరుగుతుందని 30 ఫీట్ల రోడ్డు మార్గం వదిలి పెడుతున్నారా లేదా అని, యాప్ లో సూచించిన ఎంపికలపై పూర్తిస్థాయిలో పరిశీలన చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. మరికల్ మండలంలో ఇంకా పెండింగ్ లో ఉన్న ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను వీలైనంత తొందరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మరికల్ నూతన మండల నిర్మాణ భవనాన్ని పరిశీలించి తహసిల్దార్ జమీల్ తో చర్చించారు. నూతన భవనంలో ఏ ఏ కార్యాలయాలు ఏర్పాటు అవుతున్నాయని? కాంప్లెక్స్ నిర్మాణ వ్యయం ఎంత అని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పావని, ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# 10 ఏళ్లుగా కాలుష్యంపై పోరాడుతున్న

- హిర్ ఈ బైక్స్‌తో ఉపాధి.. కాలుష్య నివారణ
- ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోండి
- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి





**జడ్చర్ల మేజర్ న్యూస్ :** గత పది, పదిహేను సంవత్సరాలుగా కాలుష్యంపై పోరాడుతున్నానని, కాలుష్య నివారణకు పాటుపడే వారికి తన వంతు సహకారం ఉంటుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. లిహిర్ ఈ బైక్స్ కంపెనీ కాలుష్య నివారణతో పాటు యువతకు ఉపాధి పొందేందుకు తోడ్పాటు నిస్తుండటం అభినందనీయమని అన్నారు. హీర్ ఇ బిజ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నెట్వర్క్ లీడర్స్ పానుగంటి సురేందర్ మల్దే మల్లేష్ నేతృత్వంలో ఎలక్ట్రిక్ స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. స్థానిక బి.ఆర్ అంబేద్కర్ కళాభవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, లీహీర్ సిఎండి ఎం.డి .అజారుద్దీన్, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు బాదిమి రవిశంకర్ హాజరయ్యారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో కాలుష్యం ప్రధాన సమస్యని, గత పది సంవత్సరాలుగా కాలుష్యంపై పోరాడుతున్నానని అన్నారు. లిహిర్ కంపెనీ తక్కువ ధరకు కాలుష్యరహిత ఎలక్ట్రిక్ స్కూటీ అందించడంతో పాటు బిజినెస్ చేస్తూ డబ్బు సంపాదించుకునే అవకాశం యువతకు మహిళలకు కల్పించడం అభినందనీయమని అన్నారు. హిర్‌సిఎండిఎం.డి అజారుద్దీన్ మాట్లాడుతూ యువతకు ఉపాధి, ఉన్నత అవకాశాలు కల్పించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహంతో నిర్వహిస్తున్న తమ కంపెనిలో రూ.15వేలతో స్కూటీ బుక్ చేసుకుని ఇద్దరితో స్కూటీలు బుక్ చేయించడం ద్వారా 6 జతల టార్గెట్ పూర్తి చేసుకున్న వారికి ఒక లక్ష ఐదువేల

మిగతా 2లో

# బ్యాంకర్ల పనితీరుపై అసంతృప్తి

- కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి సద్వినీయోగమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలి
- 2018 - 19 ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించిన 58 సబ్సిడీ రుణాల యూనిట్లను ఎందుకు గ్రౌండింగ్ చేయలేదు
- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం బ్యాంకర్లతో కేంద్ర ప్రభుత్వ బీమా పథకాల నమోదు, ఎస్టీ, ఎస్సి కార్పొరేషన్ రుణాల పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. ఇవి చాలా ముఖ్యమైన పథకాలని, బ్యాంకర్లు అందరూ సీరియస్ గా ద్రుష్టి సారించాలని సూచించారు. బ్యాంకు ఖాతాలు ఉన్న వారంతా ఈ బీమా పథకాలకు అర్హులేనని, వారందరికీ ఈ బీమా పథకాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఖాతాదారు ఇంటికి వెళ్లి వారికి ఈ బీమా పథకాలను వివరించి, నమోదు చేసుకునేలా చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతిలో పంచాయతి కార్యదర్శితో సమన్వయం చేసుకుని ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి కేవలం సంవత్సరానికి రూ.430 కడితే రూ.2 లక్షల జీవిత భీమా వస్తుందని, అదే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంలో సంవత్సరానికి కేవలం రూ.20 చెల్లిస్తే ప్రమాదం జరిగినప్పుడు పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే రూ.లక్ష, శాశ్వత అంగ వైకల్యం ఏర్పడితే రూ.2 లక్షల భీమా వస్తుందని అవగాహన కల్పించాలన్నారు. అయితే, బ్యాంకర్లు స్పందిస్తూ ఇప్పటికే ఈ ప్రక్రియ ప్రారంభించామని బదులిచ్చారు.ఎస్సీ కార్పొరేషన్ రుణాల గురించి మాట్లాడుతూ 2018-19 లో స్వయం ఉపాధి కొరకు ఎస్సీ శాఖ

మిగతా 2లో

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

(మొదటి పేజీ తరువాయి)

సీఎం కప్-2024 ప్రధానంగా గ్రామాల్లో, మండలాల్లో ,జిల్లాలో క్రీడలో ప్రతిభావంతులను గుర్తించి, ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహించబడుతున్నాయని అన్నారు. మండల, గ్రామ, జిల్లా స్థాయిల్లో ప్రతి క్రీడాకారుడికి తగిన అవకాశాలు పొందేలా చేయడం జరుగుతుందని అన్నారు.రాష్ట్రస్థాయిలో జరగబోయే పోటీలలో గద్వాల చెందిన క్రీడలు క్రీడాకారులు సెలెక్ట్, అలాగే రాష్ట్రం నుండి ఒలంపిక్ లో జరగబోయే క్రీడల్లో కూడా గద్వాల ప్రాంతానికి చెందిన క్రీడాకారులు ఎంపిక కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, బెటాలియన్ డి.ఎస్.పి రఘునాథ్ చౌహాన్, జిల్లా క్రీడా అధికారి బి.యస్ ఆనంద్,అధికారులు క్రీడాకారులు, పాల్గొన్నారు.

## 10 ఏళ్లుగా కాలుష్యంపై పోరాడుతున్న

(మొదటి పేజీ తరువాయి)

విలువైన, 3 ఏళ్ల వారంటీ గల ఎలక్ట్రిక్ స్కూటి, 3వేల విలువైన స్మార్ట్ వాచ్ ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. లీహిర్ కోర్ టీమ్ సభ్యులు బి.కృష్ణ, సయ్యద్ సమద్, విగ్నేశ్వర శాస్త్రి, ఎస్. కుమార్, బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు చైతన్య చౌహాన్, కుమ్మరి రాజు, మాజీ మార్కెట్ డైరెక్టర్ కొంగలి నాగరాజు, పెద్ది బాలకృష్ణ, హన్మగల్ల వెంకటేష్, గోపాల్ నాయక్, రామాంజనేయులు, లిహిర్ ప్రతినిధులు రవి కుమార్, జి. రాఘవేందర్, షరీఫ్, కేశవులు, బలిజ నాగరాజు, వి.మల్లేష్ వెంకట్, షర్ఫోద్దిన్, మల్దే మహేష్, రఘు, మాదేమోని రాము పాల్గొన్నారు.

## బ్యాంకర్ల పనితీరుపై అసంతృప్తి

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా మంజూరు అయిన 58 సబ్సిడీ రుణాలు గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు ఏంటని బ్యాంకర్లను, ఎస్సీ కార్పొరేషన్ ఈడీని ప్రశ్నించారు. ఆయా రుణాలు వేగంగా గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లబ్దిదారుని వారీగా రుణం గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు తెలుసుకుని బ్యాంకర్లతో కలిసి పరిష్కారం దిశగా పని చేయాలన్నారు. డ్యూయల్ అకౌంట్ తెరవని లబ్దిదారునికి వెంట ఉండి అకౌంట్ ఓపెన్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.గిరిజనుల ఆర్థికాభ్యున్నతికి 80 శాతం రాయితీపై ప్రభుత్వం ఏటా ట్రైకార్ ట్రైబల్ కార్పొరేషన్) రుణాలు కేటాయిస్తుందని, అందులోభాగంగా జిల్లాలో ఇంకా పెండింగ్ లో ఉన్న రుణాలను గ్రౌండింగ్ చేయించే విధంగా దగ్గరుండి చర్యలు తీసుకోవాలని గిరిజన శాఖ అధికారిని ఆదేశించారు. పీఎంఈజీపీ రుణాలను యువత వినియోగించుకోవాలి. ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ) కింద నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి, స్థిర ఆదాయం వచ్చే నూతన యూనిట్లను స్థాపించి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రాధాన్య రంగాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. యువత ఎవరైనా సేవా, పరిశ్రమిక రంగంలో రాణించేందుకు ఆసక్తి ఉంటే పీఎంఈజీపీ పథకాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పీఎంఈజీపీ కార్యక్రమం కింద అర్హులైన వారు వివిధ రకాల వ్యాపార యూనిట్లు పెట్టేవారికి గ్రామీణ 35శాతం వరకు సబ్సిడీ అందుతుందని చెప్పారు. లిఎవరైనా యూనిట్లు పెట్టడానికి సిద్ధంగా ఉంటే జిల్లా కలెక్టరేట్ లోని ఇండస్ట్రీస్ శాఖ అధికారి నగేష్ (8332904444)ను లేదా లీడ్ బ్యాంకు మేనేజర్ సంప్రదించాలని సూచించారు. డీఆర్డీవో పీడీ ఉమాదేవి, గిరిజన శాఖ అధికారి నుషిత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లిఖార్జున్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, ఇండస్ట్రీస్ ప్రమోషన్ ఆఫీసర్ నగేష్, బ్యాంకర్లు, పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు ధర్నా

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పది నెలల నుండి ఇదిగో రైతు బంధు అదిగో రైతు బంధు అని రైతులని మోసంచేస్తునందుకు నిరసనగా ఆదివారం బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి అదేశల మేరకు ఉదయం 10 గంటలకు మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తా లో ధర్న కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. పార్టీ నాయకులు సుభాష్, చంద్రకాంత్ తెలిపారు కార్యక్రమానికి పార్టీ కుటుంబ సభ్యులు,పార్టీ సీనియర్ నాయకులకు, మాజి ప్రజా ప్రతి నిదులు హాజరు కావాలన్నారు.

## జిల్లా మత్స్య శాఖ అధికారికి సన్మానం



**నారాయణపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రం లోని, జిల్లా మత్స్యశాఖ కారాలయంలో జిల్లా మత్స్యశాఖ అధికారి గా బాధత్యలు చేపట్టిన అతిక్ రెహమాన్ ను సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగెండ్ల వెంకటేష్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి, మెమొంటో ఇచ్చి, మాట్లాడుతూ జిల్లాలో మత్స్య సంపదని పెంచాలని, జిల్లాలోని మత్స్యశాఖ సభ్యత్వం కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాలను అమలు చేయాలని కలిసి మాట్లాడడం జరిగింది. ఈ సమావేశంలో నారాయణపేట జిల్లా ఇంచార్జీ ఎడ్ల కుర్మయ్య, అధ్యక్షుడు గణేష్, జిల్లా సభ్యులు బాలచందర్, అసెంబ్లీ కమిటీ సభ్యులు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు నీటి మీద మూటలు

**- రైతు భరోసా ఇవ్వలేమని చేతులెత్తేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**

**- కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు**



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలో రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రైతు భరోసా పథకాన్ని నిలిపివేస్తున్న తుమ్మల మాటలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ దిష్టిబొమ్మను మదనాపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు తగలబెట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ జెడ్పిటిసి సభ్యులు కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న ప్రభుత్వం త్వరలోనే ప్రజా వ్యతిరేకత మూట కట్టుకొనున్నదిఅని అన్నారు. ఎలక్షన్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది. రెండు లక్షల రుణమాఫీ ఇంకా పూర్తికాకుండానే ఇవాళ హైడ్రా పేరుతో తెలంగాణ ప్రజల దృష్టిని పక్కకు మళ్ళించే ప్రయత్నం చేస్తుంది. గత ప్రభుత్వం లో ఇచ్చే 2000 పెన్షన్ కూడా నెల నెల సరిగా రాకపోవడం వల్ల పెన్షన్ దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో రైతుబంధు పంటకు ముందే రైతుల అకౌంట్లో పడేవి ఈసారి పంటలు అయిపోయే సరికి కూడా రైతు రైతు భరోసా వేయలేదు. దసరా పండగ అన్నారు కానీ సంక్రాంతి పండుగ వచ్చే వరకు కూడా వేస్తారని కాంగ్రెస్ ప్రభుత్వం మీద నమ్మకం లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి,కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,మండల సీనియర్ నాయకులు విజయేందర్ రెడ్డి, మాసన్న, వెంకటేష్ నాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు గన్నేపల్లి మనోజ్ కుమార్, అన్ని గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు, బి ర్ స్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మంచి లక్ష్యాలను ఎంచుకోండి

**- మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో విద్యకు స్వర్ణయుగం - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** విద్యార్థులు మంచి లక్ష్యాలు ఎంచుకోవాలని స్థానిక స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో , పూర్వపు విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరుపేద (34) మరియు మెరిట్ (32) సాధించిన మొత్తం 66 మంది విద్యార్థులను ప్రోత్సహించడం కోసం సుమారు రూ:4,55,000 రూపాయల స్కాలర్ షిప్ లను ఎమ్మెల్యే అందజేశారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి ప్రతిరోజూ ఏ వార్త చూసిన హెడ్ లైన్ విద్య పైన కనిపిస్తుంది అని ఆయన చెప్పారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో వసతులను పెంచుకుందామని విద్యాలయాలను విశ్వవిద్యాలయం అభివృద్ధి చేస్తామని, విద్యార్థుల భవిష్యత్తు బంగారుమయం కావాలని, మొదటి సంవత్సరం బలమైన పునాది వేసుకొంటేనే భవిష్యత్తు నిర్మాణం బలంగా ఉంటుందని , అందుకే ఆలస్యమైన పర్వలేదు కానీ ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటూ సాగుతున్నామని ఆయన తెలిపారు. మన రాష్ట్రంలో ఎవరూ చేయలేని ప్రయోగాన్ని స్కిల్ డెవలప్మెంట్ యునివర్సిటీ ని 57 ఎకరాల స్థలంలో ఎనిమిది కోర్సులతో ప్రారంభిస్తున్నామని, హైదరాబాద్ లో ఉండే స్కిల్ యూనివర్సిటీ కి అనుబంధంగా ప్రతి జిల్లా లో ఒక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఉంటుందని, అందుకు 500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నామని, కార్పస్ ఫండ్ కు 100 కోట్ల రూపాయలు ఆదాని గ్రూప్ అందజేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. స్కిల్స్ కలిగి ఉంటే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయని, లక్షలమంది పనిచేస్తున్న గొప్ప గొప్ప సంస్థల లో మీరు కూడా ఉపాధి అవకాశాలు మెరుగు నేర్చుకోవడానికి, స్కిల్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. గత ప్రభుత్వం చేసిన అప్పు 7 లక్షల కోట్ల రూపాయల కు వడ్డీలు కట్టుకుంటూ, అభివృద్ధి లో , సంక్షేమం లో ముందుకు సాగుతున్నామని, అలాగే ఎక్కడ అయితే పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయో, వాటిని అప్ గ్రేడ్ చేస్తూ ఇంజనీరింగ్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నామని, ఐటిఐ కళాశాల లో అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు ప్రారంభించడం జరుగుతుందని, పాలమూరు విశ్వవిద్యాలయం లో ఇంజనీరింగ్ కాలేజ్ మరియు న్యాయ (లా) కళాశాల నిర్మాణం జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. రాబోయే 4సంవత్సరాల కాలంలో విద్యాలయాలు, విశ్వవిద్యాలయాలు మెరుగైన వసతులు కల్పించి దేశానికి ఆదర్శంగా నిలిపే ప్రయత్నం చేస్తామని, విద్యలో వెనక బడిన తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ బాబు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పూర్వపు విద్యార్థుల సంఘం అధ్యక్షులు రామేశ్వర్, కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, కుమార్,ఎన్.శ్రీనివాస్, శ్యాం,రాం చంద్ర, పి.లక్ష్మినారాయణ, కౌన్సిలర్ల , మోతిలాల్, ఉమర్ , ఖాజా పాషా, పాపారాయుడు, నాయకులు శ్రీనివాస్ యాదవ్, సల్మాన్, పాల్గొన్నారు.

## పోలీస్ డ్యూటీ మీట్‌లో రన్నర్‌గా జోగులాంబ జోన్






**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మొట్టమొదటి సారిగా నిర్వహించిన పోలీస్ డ్యూటీ మీట్‌లో ఓవరాల్ రన్నరప్ ట్రోఫిని జోగులాంబ జోన్ కైవసం చేసుకుంది. రాష్ట్రస్థాయి ట్రోఫి అందుకున్న జోనల్ నోడల్ అధికారి మహబూబ్‌నగర్ అదనపు ఎస్పి రాములు, మహబూబ్‌నగర్ జిల్లా నుండి విడియోగ్రఫిలో శ్రీనివాస్ రెడ్డి, యాంటి సబోటెక్ చెక్ నందు సిల్వర్ మెడల్ చంద్రశేఖర్ గౌడ్ అందుకున్నారు. ఈ సందర్భంగా వీరిని డిఐజి అభినందించారు. మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పి జానకి, నారాయణపేట ఎస్పి యోగేష్ గౌతమ్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

## రోడ్డంతా గుంతల మయం





**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట నుండి చాకలి పల్లి వెళ్లే రోడ్డు గుంతలు పడి అద్వానంగా తయారై వాహనాలు వెళ్లాలంటేనే ఇబ్బందులకు గురవుతున్నామని వాహనదారులు వ్యాపో పోతున్నారు. గత నెల రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడంత గుంతలమైంది దీంతో ప్రమాదాలు అయ్యే అవకాశం లేకపోలేదని పలువురు చర్చించుకుంటున్నారు వనపర్తి నుండి గోపాల్పేట వయా చాకల్ పల్లి నాగర్ కర్నూల్ వెళ్లే ఈ రోడ్డు నాగర్‌కర్నూల్‌కి వెళ్లాలంటే దాదాపు 7 కిలోమీటర్లు దూరం తగ్గుతుంది. చాకలపల్లి గ్రామస్తులు ప్రతినిత్యం మండల కేంద్రానికి రావాల్సిందే పాఠశాల , కాలేజీ విద్యార్థులు తోపాటు ప్రతి చిన్న పనికి పెద్ద పనికి ఈ రోడ్డు వెంట మండల కేంద్రానికి రావాల్సిందే వర్షాల మూలాన డీ-8 కాల్వ దగ్గర ఒక సైడు పెద్ద గుంతలాపడి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఒకవేళ రాత్రిపూట వెళ్లాల్సి వస్తే ప్రమాదం గురయ్యే అవకాశం ఉందని వాహన దారులు అంటున్నారు గ్రామానికి ఆర్టిసి బస్సులు రాకపోకలు తక్కువగా ఉండడంతో ప్రజలు ప్రైవేటు వాహనాలు మోటార్ సైకిల్ పైనే ప్రయాణం చేయాల్సి వస్తుంది గతంలో చాకలి పల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సుల సౌకర్యం ఉండేది కాదు ఈ మధ్యకాలంలోనే విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సులు నడుపుతున్నారు ఈ రోడ్డుకు గుంతలే కాకుండా రోడ్డు కు ఇరువైపులా ముళ్ళకంప చెట్లు రోడ్డుకు రావడంతో మలుపుల వద్ద ఎదురుగా వచ్చే మోటార్ సైకిల్ ఆగిపించగా ప్రమాదాలు జరుగుతున్నాయి పూర్వము నాగర్ కర్నూల్ కు వెళ్లాలంటే ఈ ప్రాంత ప్రజలు ప్రైవేటు బస్సుల ద్వారా ఈ రోడ్డు నుండే వెళ్లేవారు గతంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో ఈ మండలం ఉన్నప్పుడు కోర్టు విద్యుత్తు తదితర ప్రభుత్వ కార్యాలయం వెళ్లాలంటే ఈ దారి వెంటనే వెళ్లేవారని ఈ రోడ్డు చాలా ఏళ్ల నుంచి ఉన్నది కాబట్టి ఇది గుర్తించి సంబంధిత అధికారులు గుంతలు పడిన మరమ్మతులు చేపట్టి రోడ్డు వెంబడి ఉన్న ముళ్ల చెట్లను తొలగించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని వాహనదారులు గ్రామస్తులు కోరుతున్నారు.

## గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేసిన ఎంపీడీవో రాఘవ



**వనపర్తి రూరల్ మేజర్‌న్యూస్:** వనపర్తి మండలం మెంటపల్లి గ్రామపంచాయతీని వనపర్తి మండల అభివృద్ధి అధికారి రాఘవ సందర్శించి రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నర్సరీలో మొక్కల పెంపుదలకు సంబంధించి సూచనలు చేయడం జరిగింది. గ్రామపంచాయతీలో గల ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులు సక్రమంగా స్కూలుకు హాజరయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా గ్రామపంచాయతీని సందర్శించి గ్రామపంచాయతీలో ఉన్నటువంటి రికార్డులను పరిశీలించి అప్డేట్ చేసుకోమని పంచాయతీ కార్యదర్శికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ పంచాయతీ కార్యదర్శి శంకర్ రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలో వివిధ వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ సత్యం తెలిపారు. శనివారం పట్టణంలోని రెండు, మూడు, 15వ వార్డులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా జరుగుతున్న సిసి, డ్రైనేజీ పనులను మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. నాణ్యత పరిమాణంలో పనులు చేయాలని గుత్తేదారులకు సూచించారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు, అసిస్టెంట్ ఇంజనీర్ షబ్బీర్ అహ్మద్, నాయకులు నూనె శ్రీను, శానవాజ్ ఖాన్, జమ్ముల శ్రీకాంత్, కదారి సంతు యాదవ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, రాజు, తదితరులు ఉన్నారు.

## తుఫాన్‌తో ఆందోళన చెందుతున్న పత్తి రైతులు



**పదర, మేజర్‌న్యూస్:** పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో వరుసగా కురుస్తున్న తుఫానుకు పత్తి పంటకు మొలకలు వచ్చి నష్టం జరగడంతో పత్తి రైతులు ఆందోళన చెంచుతున్నారు, గత పది రోజుల నుండి వరుసగా తుఫాన్ కురవడంతో ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పత్తి పంట చేతి కి వచ్చే క్రమంలో మొలకలు వచ్చి నష్టపోవడంతో రైతులు దిక్కుతోని స్థితిలో ఉన్నారు, ఖరీఫ్ పంటలపై ఎన్నో ఆశలు పెట్టుకొని వ్యాపారుల వద్ద, బ్యాంకుల నుండి పంటల సాగు కోసం అప్పులు తీసు కు వచ్చి పెట్టుబడి పెట్టగా తుపాన్తో ఇంత నష్టం జరిగితే పంట రుణాలను తిరిగి ఎలా చెల్లించాలని రైతులు ఆవేదన చెందుతున్నారు, సంబంధించి అధికారులు స్పందించి పత్తి పంటలను పరిశీలించి జరిగిన నష్టం వివరాలను ప్రభుత్వానికి పంపి పంటల నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

### - ముగ్గురిపై కేసు నమోదు - ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ తాండ, జెపి నగర్ తండా, ఉరుకొండ మండలంలోని రెడ్యతండా లో కల్వకుర్తి ఎక్సైజ్ శాఖ, ఎస్ టి ఎఫ్, బి, టిమ్ హైదరాబాద్, ఎయిర్ఫోర్స్మెంట్ మహబూబ్ నగర్ టీమ్, డిటిఎఫ్ నాగర్ కర్నూల్ టిమ్ ఆధ్వర్యంలో శనివారం గుడుంబా స్థావరలపై దాడులు నిర్వహించారు. దాడులలో 23 లీటర్ల నాటు సార, 30 కేజీల పటిక స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి వెల్లడించారు, 820 బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు, గుడుంబా క్రయవిక్రయాలు జరిపిన ముగ్గురు వ్యక్తులపై ఐదు కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు, నాటు సారా ఎవరు తయారుచేసిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు, ఈ దాడులలో సిఐలు బాలక్రిష్ణరెడ్డి, రాజ్యలక్ష్మి, ఎస్సైలు అరుణ, సతీష్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## లోక్ అదాలత్‌లో అధిక కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలి

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు




**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్‌మేజర్‌న్యూస్:** జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకుని డిసెంబర్ నెలలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్‌లో పెద్ద సంఖ్యలో కేసులు రాజీ కుదిరి పరిష్కార మయ్యేలా కృషి చేయాలని జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన, సెషన్స్ జడ్జి డి రాజేష్ బాబు అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ కోర్టు కాంప్లెక్స్‌లో డిసెంబర్ లో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై నిర్వహించిన కోఆర్డినేషన్ సమీక్షా సమావేశంలో జిల్లా న్యాయమూర్తి డి రాజేష్ బాబు మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలోని వివిధ కోర్టుల్లో 13762 కేసులు పెండింగ్లో ఉన్నాయని, అందులో భూ తగాదాలకు సంబంధించి 6236 కేసులు పెండింగ్లో ఉండగా, క్రిమినల్ కేసులకు సంబంధించి 7526 కేసులు పెండింగ్లో ఉన్నాయన్నారు. డిసెంబర్లో నిర్వహించే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగపర్చు కుని ఎన్నో ఏండ్లుగా పరిష్కారం కాని కేసులను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పోలీసు లకు, వివిధ శాఖల అధికారులకు సూచించారు. గత సెప్టెంబర్ 29వ తేదీన నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా 20,071 కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. అదేవిధంగా డిసెంబర్లో నిర్వహించే లోక్ అదాలత్ కు అధిక సంఖ్యలో కక్ష దారులు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని కోరారు. కోర్టుల నుండి సమన్లు అందుకున్న వ్యక్తులను కోర్టులో హాజరుపరిచే బాధ్యత పోలీసులపైనే ఉంటుందని తెలిపారు. కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సబిత మాట్లాడుతూ పోలీసులు, న్యాయవాదులు అన్ని శాఖల అధికారులు లోక్ అదాలత్‌కు సహకరించాలన్నారు. ప్రతి ఒక్క సామాన్య వ్యక్తికి న్యాయం అందేలా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అదనపు ఎస్పి రామేశ్వర్, ఎక్సైజ్ సూపరిండెంట్ గాయత్రి, న్యాయవాదులు, సీఐలు,ఎస్ఐలు, పీపీలు, పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను వ్యతిరేకించాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి కె. విజయ రాములు



**అమరచింత, మేజర్ న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు పిలుపునిచ్చారు. శనివారం అమరచింత మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో సిపిఐ మండల స్థాయి సమావేశంలో విజయరాములు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారని ప్రభుత్వాలపై ధ్వజమెత్తారు. ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని వాగ్దానం చేశారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ హామీలను సక్రమంగా అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచిన ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన అమలుకు నోచుకోలేదని ఆయన ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వాల మెడలు వంచన హామీలను సాధించుకుంటామని ఆయన అన్నారు. ఎన్నికల హామీల పరిష్కారం కై ప్రజా ఉద్యమాలను ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం, పట్టణ కార్యదర్శి భాస్కర్, నాయకులు మల్లేష్, శ్యాంసుందర్, రవీందర్, లక్ష్మీనారాయణ, గీతమ్మ, నిస్సార్, కుతుబ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వానికి ప్రజల్లో విశేష స్పందన

### - జిల్లా బిజెపి నాయకులు వేముల నరేందర్రావు, డి.నారాయణ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఇందిరాపార్కు దగ్గర ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు రవి నాయక్ ఆధ్వర్యంలో శనివారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా సభ్యత్వ ఇంచార్జ్ వేముల నరేంద్రరావు జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ బిజెపి సభ్యత్వానికి ప్రజలు నీరాజనం పలుకుతున్నారని తండాలు గ్రామాలు,పట్టణాల్లో యువకులు, మహిళలు, రైతులు బిజెపిలో స్వచ్ఛందంగా సభ్యత్వాన్ని తీసుకుంటున్నారని ఇప్పటికే వనపర్తి జిల్లాలో సభ్యత్వం 15 వేలకు చేరిందని మరి కొన్ని రోజుల్లో ఈ సంఖ్య రెట్టింపు అవుతుందని కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే శ్రీరామరక్షగా ప్రజలు భావిస్తున్నారని అందువల్లనే సభ్యత్వానికి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, ఉపాధ్యక్షులు రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఎస్టి మోర్చా ఉపాధ్యక్షులు లాల్ సింగ్ నాయక్, లాలు నాయక్, శంకర్ నాయక్, ఎస్టీ మోర్చా టౌన్ అధ్యక్షులు శంకర్, లింగేశ్వర నాయక్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, రాజు, మరియు బిజెపి సీనియర్ నాయకులు మరియు యువత పాల్గొన్నారు.

## మధ్యహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్ న్యూస్:** పిల్లలు చదువులో రాణించి ఉన్నత శిఖరాలు అధిరో హించేందుకు గురువులతో పాటు,తల్లిదండ్రులు దోహదపడాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని జిలుగుపల్లి ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల జరిగే పిటిఎం సమావేశా లకు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరవుతూ విద్యార్థుల అభ్యాసనం ప్రగతిని నిరంతరం తెలుసుకుంటూ ఉపాధ్యాయులకు సహకారం అందించినట్లయితే మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసిన వారవుతారని అన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా సకాలంలో పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. చిన్నతనం నుంచే పిల్లలు చక్కని క్రమశిక్షణ అలవర్చు కుని చదువులో రాణించే విధంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయు లు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అనంతరం యుపియస్ కోమటికుంటలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పిల్లలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు.పిల్లలు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే విధంగా చూడాలని, ఆరోగ్యంగా ఉంటేనే చదువు పట్ల శ్రద్ధ కలుగుతుందని సూచించారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న వసతులను సద్వినియోగ పరుచుకుంటూ ప్రభుత్వ బడులు బలోపేతం కావడానికి దోహద పడాలని కోరారు. దత్తారం,బాకారం ప్రాథమిక పాఠశాలలను సందర్శించి కొత్తగా నియామకమైన ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మెరుగైన ఫలితాల కోసం విద్యార్థుల గుణాత్మక విద్య బోధనతోపాటు విద్యా ప్రమాణాలు పెంచేందుకు, నాణ్యమైన విద్యా బోధన కోసం కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా ఉపాధ్యాయు లు బోధించినప్పుడే విద్యార్థుల నుండి మంచి ఫలితాలు పొందవచ్చునని ఉపాధ్యాయులకు సూచించారు.

## రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు గా చారకొండ వెంకటేష్ నియామకంపై హర్షం

### - మండల సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు ఆంగోతు నరేష్ నాయక్



**చారకొండ, మేజర్ న్యూస్ :** చారకొండ మండల కేంద్రానికి చెందిన పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారకొండ వెంకటేష్ కు రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడిగా ప్రభుత్వం శుక్రవారం నియమించడంపై మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఆంగోత్ నరేష్ నాయక్ తోపాటు మండలంలోని పలువురు నాయకులు , గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీలో విద్యను అభ్యాసిస్తూ క్రియాశీలాగంగా పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. మారుమూల ప్రాంతానికి చెందిన చారకొండ వెంకటేష్ కు రాష్ట్ర విద్య కమిషన్ సభ్యుడిగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ మరియు పదర మండలాలలోని ఉన్నత పాఠశాలలు మరియు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా సభ్యత్వాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 వేల పిఎస్ హెచ్ఎం పోస్టులను ప్రమోషన్ ద్వారా భర్తీ చేస్తామని చెప్పడం జరిగింది. బిఈడి అర్హత గల ఎస్జిటిల కు ప్రమోషన్ ఇవ్వాలని, సిపిఎస్‌ను రద్దు పరచి పాత పెన్షన్ను అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డిఎలను విడుదల చేయాలని, పిఆర్సి గడువు ముగిసినందు వల్ల వెంటనే పిఆర్‌సిని అమలు చేయాలని, కస్తూరిబా విద్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు టైం స్కేల్ ను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు పెంట్య నాయక్, నాయకులు భరత్, భాస్కర్,రమేష్ ,గోవర్ధన్ సతీష్ కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 21,22,23 తేదీల లో భద్రాద్రి కొత్త గూడెంలో జరగనున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని శనివారం ఐద్వా కల్వకుర్తి టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఆ సంఘం పోస్టర్ ను ఆవిష్కరించారు. 21 న నిర్వహించే భారీ బహిరంగ సభకు ఏఐడి డబ్ల్యూ ఏ జాతీయ నాయకురాలు మాజీ పార్లమెంటు సభ్యురాలు బృందాకరత్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని మహిళా సంఘం నాయకురాలు పద్మ, జయమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల, కృష్ణవేణి, అరుణ, సునీత, మయూరి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన ముచ్చుమారి ఆనంద్ (48) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో గంధం వంశీకృష్ణ అంకుర్ నరసింహ ఉప్పరి శంకరయ్య వడ్ల రాజేందర్ చారి కడమంచి సాయికుమార్ వెంకటేష్ మహేష్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీలలో పాలమూరు జయకేతనం



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీలలో బెస్ట్ స్క్రిప్ట్ రైటర్ మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన కె.దీక్షిత ( దక్ష హైస్కూల్) ఎన్నికవడం ఆహ్వానించదగ్గ పరిణామమని డిఇఓ రవీందర్ శనివారం విద్యార్థినిని అభినందించారు. దీక్షితను రాష్ట్ర ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్ ప్రశంసా పత్రం, శాలువాతో అభినందించారు. ఈ సమావేశంలో సి ఎమ్ ఓ బాలు యాదవ్ ,డి ఎస్ ఓ బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## హత్యకేసులో ఇద్దరికి జీవిత ఖైదు

**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్ :** చిన్నచింతకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో జానంపేట గ్రామానికి చెందిన చిన్న రాజు హత్య కేసులో లలిత, కురుమూర్తి అనే ఇద్దరికి జీవిత ఖైదు, రూ. 5000 జరుమాన విధిస్తూ మహబూబ్‌నగర్ ఫామిలీ కోర్టు 3వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీమతి ఆర్. శ్రీదేవి తీర్పు చెప్పారు. కంసలి శివానంద చారి, పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సిసి కుంట పోలీసులు హత్య కేసులో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. ముద్దాయిలకు శిక్ష పడుటకు కృషి చేసిన బాలస్వామి, నరేష్ కుమార్, అంజనేయులు, పాండురంగారెడ్డి, నర్సింహులు, వెంకటయ్య, శేఖర్‌లను జిల్లా ఎస్పి జానకి అభినందించారు.

# రాహుల్ గాంధీ సాక్షిగా రైతు డిక్లరేషన్‌ను తుంగలో తొక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**- అసంపూర్తిగా రూ : 2 లక్షల రుణమాఫీ రైతు భరోసా కు పంగనామాలు**
**- సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల రైతు భరోసా ఇవ్వలేమని చెప్పడం సిగ్గుచేటు**
**- రైతు వ్యతిరేక చర్యలపై వనపర్తిలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి అని బి.ఆర్.ఎస్ డిమాండ్ చేసింది. రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతు భరోసా ఇవ్వలేమని సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల వ్యాఖ్యలను నిరసిస్తూ అంబేద్కర్ చౌరస్తాలో బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యములో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం చేశారు ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్ సందర్భంగా రాహుల్ గాంధీ సాక్షిగా రైతులకు డిసెంబర్9 నాటికి 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రుణ మాఫీ కోసం 30వేల కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చి క్యాబినేట్లో 27వేల కోట్లు మంజూరు అని కేవలం 17వేల కోట్లు ఇచ్చి రైతులను దగా చేయడం గాక డిసెంబర్9 తర్వాత రైతు భరోసా క్రింద యాసంగిలో ఒక్క ఏకరాన్నికి 7500 వానకాలానికి 7500 చొప్పున సీజన్ కు 9000వేల కోట్లు ఇస్తామని సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల.నాగేశ్వర్ రావు రైతు భరోసా ఇవ్వలేమని చెప్పడం రైతులను నట్టేట ముంచడమే అని దుయ్యబట్టారు. కౌలు రైతులకు,రైతు కూలీలకు రైతు భరోసా ఇస్తామని మోసం చేసి గద్దెనెక్కిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కిందని రైతు భరోసా ఇవ్వలేని రేవంత్ రెడ్డి ముక్కునేలకు రాసి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా నిరుద్యోగ భృతి ఇచ్చి జాబ్ క్యాలండర్ ప్రకటిస్తామని నిరుద్యోగులపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే కాంగ్రెస్ హామీలు ఆసరా ఫించన్,కళ్యాణ లక్ష్మితో పాటు తొలం బంగారం,మహిళలకు 2500 మొదలగు హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,నాగన్న యాదవ్, ఉంగ్లమ్. తిరుమల్, జాత్రునాయక్ ,దేవర్ల.నరసింహ, జో హెబ్ హుస్సేన్, ప్యాటా. తిరుపతయ్య, చిలుక. సత్యం, మహేశ్వరరెడ్డి, సయ్యద్ జమేళ్, శాంతన్న సాగర్, చీర్ల శ్రీనివాసులు, జానంపేట శ్రీను, సూర్యవంశపు. గిరి,హేమంత్ ముదిరాజ్, చిట్యాల రాము, వహీద్, బాలకృష్ణ, వజ్రాల.రమేష్, కవితానాయక్, బెంగాలీ. రఘు, ఖాదర్యా, అయ్యూబ్, తోట. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలో నిర్మాణం



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని సిపూర్ గ్రామంలో శనివారం రోజు తల్లిదండ్రుల సమావేశం ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు జనార్ధన్ మాట్లాడుతూ పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించి బాధ్యత తీసుకోవాలని అన్నారు. పాఠశాలల్లో సకల సౌకర్యాలు ఉన్నాయి కాబట్టి విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మన పాఠశాలలో ఉన్న లోటు ఉపాధ్యాయుల కొరత, విద్యార్థులను చదువు నేర్పి ప్రయోజకులను చేయాలని మాకు చాలా తపన ఉన్నది కాబట్టి తల్లిదండ్రులు సహాయ సహకారాలు తప్పకుండా అందించాలని కోరారు. గత నెలల్లో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ఉపాధ్యాయులు కొరత వలన లిక్కి జ్యోతిని వాలంటీర్ గా నియమించుకోవడం జరిగింది. వాలంటీరుగా నియమించుకొని నెల పూర్తి కావడంతో, శనివారం జరిగిన సమావేశంలో విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామ పెద్దల సహకారంతో జ్యోతి కి 6000 రూపాయల వేతనం గ్రామ పెద్దల చేతుల మీదగా ఇవ్వడం జరిగింది. తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించి ముందుకు వచ్చి అధిక సంఖ్యలో పాల్గొంటే ఇంకా మా సహకారాలు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ అన్నారు. అదేవిధంగా ప్రతి నెల పేరెంట్స్ మీటింగ్ కి తప్పకుండా తల్లిదండ్రులు హాజరై బాధ్యతగా వారి సహకారాలు అందిస్తే విద్యార్థులను తీర్చిదిద్ది ప్రయోజకులను చేస్తారని, మా వంతు సహకారాలు కూడా ఎల్లప్పుడూ ఉంటాయని వివోఏ సిహెచ్ గోపాల్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలో నిర్మాణం అవుతుందని పెద్దలు చెప్పిన విధంగా,తల్లిదండ్రులు విద్యార్థులను తప్పకుండా పాఠశాలకు పంపించే శ్రద్ధ తీసుకోవాలని కోరారు. నర్వ మండల కేంద్రంలో ప్రతి పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నవీన్ కుమార్, రామకృష్ణారెడ్డి, నడిపి కురుమూర్తి గౌడ్, రాములు గౌడ్, లక్కీ చంద్రశేఖర్, అంగన్వాడి టీచర్ గాయత్రి దేవి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిని కఠినంగా శిక్షించాలి

**- రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సంస్థ చైర్మన్ చిన్నమ్మ థామస్**




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** దేశంలో బాల్య వివాహాలపై సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజనం కోసం దాఖలైన పిటిషన్ పై జస్టిస్ జేబీ వార్త వాళ్ళ జస్టిస్ మనోజ్ మిశ్రా తో కూడిన ధర్మాసనం తీర్పు వెలువడించడం పట్ల రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ చిన్నమ్మ థామస్ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఉన్న రూలర్ డెవలప్మెంట్ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బాల్ వివాహం జరగక ముందే దానిని అడుక్కోవాలని ప్రధాన న్యాయమూర్తి చంద్రుడ్ నేతృత్వంలో త్రిసభ్య ధర్మాసనం తీర్పు వెలువరించిన స్వచ్ఛంద సంస్థలు సంతోషం వ్యక్తం చేసినట్లు ఆమె తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో నేటికీ బాల్యవివాహాలు చేస్తూ చిన్నారి బాలికల జీవితాలకు తల్లిదండ్రులు వెలుగులు నింపాల్సింది పోయి. వారి జీవితాన్ని నాశనం చేస్తున్నారని ప్రతి ఒక్క తల్లిదండ్రులు కూడా ఆలోచించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిని కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. మైనర్లుగా ఉన్న ఆడపిల్లలకు భాగస్వామిని ఎంచుకునే స్వేచ్ఛను తల్లిదండ్రులు హరింప చేస్తున్నారని అన్నారు. సామాజిక రుక్మతులను నిర్మూలించుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మార్గదర్శకలను జారీ చేసిందని దేశంలో ప్రతి జిల్లాలో బాల్య వివాహాలను నిషేధించేందుకు సిఎంపిఓ ల ను ప్రత్యేకంగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్నన్ కుమార్, రాజశేఖర్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు విశ్వవిద్యాలయ అధ్యాపకుడికి డాక్టరేట్ - కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి




**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో ఫార్మసీ కళాశాల యందు గత దశాబ్ద కాలానికి (2012 నుంచి ఇప్పటివరకు) పైగా అధ్యాపకుడిగా పనిచేస్తున్న బైరి సురేష్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. ప్రొఫెసర్ వి. అలగర సామి మరియు ఆర్ శ్యాంసుందర్ పర్యవేక్షణ లో "డిజైన్ సింథసిస్ బయాలజికల్ ఎవల్యూషన్ అఫ్ హెటిరోసైక్లిక్ హైబ్రిడ్స్ యాస్ యాంటీ క్యాన్సర్ ఏజెంట్స్ అనే అంశం పై తీసిస్ సమర్పించారు. ఈయన తల్లిదండ్రులు బైరి బాలయ్య మరియు బైరి కళావతి. నిజామాబాద్ జిల్లా చెందిన కల్లడి గ్రామం. ఈయన విద్యాభ్యాసం పదవ తరగతి జిల్లా పరిషత్ పాఠశాల కళ్ళడి, ఇంటర్, ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ లో, బీఫార్మసీ, సెయింట్ పీటర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్, కాకతీయ యూనివర్సిటీ, ఎం ఫార్మసీ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ మొహాలి, పంజాబ్ లో పూర్తి చేశారు. ఈయన విద్యార్థులు పలు ఉన్నత ఉద్యోగాలలో దేశ విదేశాల్లో స్థిరపడ్డారు.ఈయన చేసిన పరిశోధనా పత్రాలు పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్ లో ప్రచురితమయ్యాయి. పలు సదస్సులలో పత్ర సమర్పణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి డా బైరి సురేష్ ను శనివారం అభినందిస్తూ ప్రస్తుతం ప్రపంచాన్ని పట్టి పిడిస్తున్న కాన్సర్ మహమ్మారిని పారాదోలాలని, అందుకు హేటేరోసైక్లిక్ కాంపౌండ్స్ క్రియాశీలకంగా పని చేస్తాయని అన్నారు.డాక్టర్ బైరి సురేష్ మాట్లాడుతూ , సుదీర్ఘ ప్రయాణంలో తోడున్న నా గురువులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, మిత్రులకు, ముఖ్యంగా మా పాలమూరు విశ్వవిద్యాలయ అధికారులందరికీ ధన్యవాదములు చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా నూర్జహాన్, హెచ్ ఓ డి డా. వి. ప్రభాకర్ రెడ్డి, డా అర్జున్ కుమార్, డా. రవికుమార్ డా. భూమయ్య డా. రవీందర్ రెడ్డి, డాక్టర్ వేణు, డా అరుంధతి ,డా శ్రీధర్ రెడ్డి, డా సుదర్శన్ రెడ్డి,సోమేశ్వర్, డాక్టర్ రవి కాంత్ డాక్టర్ ఈశ్వర్, రామ్మోహన్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## క్యాతన్‌పల్లిలో లోపించిన పారిశుధ్యం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని క్యాతన్ పల్లి గ్రామంలో ఓ ఏరియాలో డ్రెయినేజీ రోడ్లపై ఏరులై పారుతుంది గత కొన్ని రోజులుగా నీళ్ళు అలానే రోడ్డు పై పారుతుండ డంతో ఆ కాలని వాసులు తీవ్ర అవస్థలు ఎదుర్కొం టున్నారు కనీసం నడవడానికి కూడా రాని దుస్థితి నెలకొంది దీంతో చాలా మందికి వివిధ రోగాలు వచ్చి ఆసుపత్రు ల పాలైనట్లు కాలని వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## విద్యార్థులు సమ్మేటివ్ పరీక్షలకు గైర్హాజరు కాకుండా చూసుకోవాలి : ప్రధానోపాధ్యాయులు రవీందర్



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని ఉప్పర్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యా ర్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సమావేశం నిర్వహిం చడం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ సోమవారం నుండి సమ్మేటివ్ పరీక్షలు జరగనన్నందున విద్యార్థులను ప్రతిరోజు పరీక్షలకు హాజరయ్యేటట్లు చూడాలని తల్లిదండ్రులను కోరారు. అదేవిధంగా విద్యార్థులకు ఆపార్ కార్డు అనుసంధానం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గీసిన చిత్రలేఖనం ను ప్రదర్శించడం జరిగింది. అనంతరం పాఠశాలకు బదిలీల్లో వచ్చిన ఉపాధ్యాయులు రాకేష్ కుమార్, పావనిను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శివమ్మ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు వారిని ఘనంగా సన్మానించి, విద్యార్థులకు మంచి గుణాత్మక విద్యను అందించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు రాకేష్, జగదీష్, పావని, నరసింహ విద్యార్థుల తల్లిదండ్రులు మౌలాలి, చిన్న నర్సింలు,కృష్ణ, రేనమ్మ, లక్ష్మీ,మంజుల,రవి, నర్సిములు, రోజా తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో ప్రతిభ కనబరిచిన సన్ షైన్ స్కూల్ విద్యార్థిని



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ కరాటే సెలక్షన్స్ నిన్న మహబూబ్ నగర్ లో జరిగిన నారా యణపేట జిల్లా స్థాయి అండర్ 14 ఇయర్స్ బాలికల విభాగంలో నారాయణపేట పట్టణ స్థానిక సన్ షైన్ స్కూలు నందు ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని స్రవంతి మడివల్ ఉమ్మడి జిల్లా సాయి పోటీలకు ఎంపిక అయ్యింది. శనివారం రోజు మహబూబ్ నగర్ లో జరిగిన ఉమ్మడి జిల్లా పోటీల్లో కూడా ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనందున పాఠశాల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేసింది. రాష్ట్రస్థాయిలో కూడా రాణించాలని పాఠశాల కరస్పాండెంట్ అభిలాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సాధన, కరాటే మాస్టర్ అశోక్ అభిలషించారు.

## పియూలో తైక్వాండో క్రీడాకారుల ఎంపికలు



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు విశ్వవి ద్యాలయంలో తైక్వాం డో పురుషుల విభాగంలో క్రీడాకా రులను సౌత్ జోన్ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు శనివారం ఎంపికలు చేశారని యూనివర్సిటీ పీడి డాక్టర్ వై శ్రీనివాసులు ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు గురునానక్ దేవ్ యూనివర్సిటీ అమృత్సర్ పంజాబ్లో నిర్వహించే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో జ్ఞానేశ్వర్, తరుణ్,ఎం. కుమార్, సాయికుమార్ పాలమూరు యూనివర్సిటీ క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఎంపిక కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణయ్య, డాక్టర్ సత్య భాస్కర్ రెడ్డి, జె.బాబులాల్, పాలమూరు జిల్లా తై క్వాండో అసోసియేషన్ సెక్రెటరీ పి వెంకటేశ్వర్ రావు ,తై క్వాండో ఆఫీసర్లు శారద, మన్యంలో పాల్గొన్నారు. 21 న కబడ్డీ స్త్రీ ,పురుషుల జట్ల ఎంపికలు నిర్వహిస్తామని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ వి. సత్యనారాయణ అకాల మరణానికి వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనాన్ని పాటిస్తూ వ్యాయామ విద్యలో వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

# పీయూలో నార్కోటిక్స్ పై అవగాహన కార్యక్రమం

### -యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి - ముఖ్య అతిథి రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి

### -మదకద్రవ్యాల వల్ల నేర ప్రవృత్తి పెరుగుతుంది - జిల్లా డిఎస్పీ వెంకటేశ్వర్లు



**మహబూబ్‌నగర్‌పియు మేజర్‌న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్‌సెల్, జిల్లామేజిస్ట్రేట్, పోలీస్ విభాగం సంయుక్తంగా ఫార్మసీ ఆడిటోరియంలో శనివారం నార్కోటిక్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. డా మధు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరం గా ఉండాలని, మత్తు పదార్థాలు కేంద్ర నాడి వ్యవస్థ మీద పని చెయ్యడం వల్ల అఛేతన స్థితికి చేరుకుంటారని, ఈరోజుల్లో మత్తు పదార్థాలు చాకోలెట్ ల రూపం లో చిన్న పిల్లలు చదివే పాఠశాల లకు వ్యాపించాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా డిఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మత్తు కు బానిస కావడం వల్ల నేర ప్రవృత్తి పెరిగి, నేరాల శాతం పెరుగుతుందని, మన జిల్లా లో ఒక అమ్మాయి మత్తుకు బానిస అయి వాళ్ళ నాన్న ను హత్య చేసిందని, డ్రగ్స్ బానిస అయిన వ్యక్తులకు రెహబిలిటేషన్ సెంటర్ కి పంపి పరివర్తన కల్పించాలని అన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ డ్రగ్స్ రహిత మహబూబ్ నగర్ కోసం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ సెల్ డైరెక్టర్ డా ప్రవీణ, ప్రిన్సిపాల్స్ డా నూర్జహాన్, డా బషీర్ అహ్మద్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డా శాంతి ప్రియ, వివిధ విభాగాల ఆధిపత్తులు డా కుమార స్వామి, డా ప్రభాకర్ రెడ్డి, సూపరింటెండెంట్ రవీందర్, ప్రోగ్రాం అధికారులు డా రవికుమార్, డా అర్జున్ కుమార్ డా శివకుమార్ సింగ్, జ్ఞానేశ్వర్, గాలేన్న, డా ఈశ్వర్, డా చిన్నా దేవి, అధ్యాపకులు సుదర్శన్ రెడ్డి, డా వెంకటేష్, డా శిలాస్, డా సురేష్, రామ్మోహన్ సురేష్, నాన్ టీచింగ్ ప్రతినిధులు రామ్మోహన్, సూర్య విద్యార్థులు పాల్గొన్నారు.

# మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి డాక్టరేట్

### - గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుంచి ప్రధానం



**మక్తల్ మేజర్ న్యూస్ :** స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ప్రఖ్యాత అమెరికా యూనివర్సిటీ గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. పాండిచ్చేరి వేదికగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి అధికారులు డాక్టరేట్ తోపాటు ప్రశంసా పత్రం అందజేశారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి డాక్టరేట్ అందించినట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే కు డాక్టరేట్ అందించడంతో మక్తల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ రవికుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. స్థానిక మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. అనంతరం మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా ముందంజలో నిలిచే వాకిటి శ్రీహరి ఇప్పటికే ఎన్నోసార్లు తన సేవా తత్పరతతో ముందంజలో నిలిచారని అన్నారు. నియోజకవర్గ ప్రజలే కాకుండా.. రహదారులపై ఎవరికి ఎలాంటి చిన్న ఆపద కలిగినా తాను ఉన్నానంటూ భరోసా కల్పించి .. వారికి చేయూత కల్పించే దిశగా చేపట్టిన సేవా కార్యక్రమాలు అద్భుతం అని కొనియాడారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఇప్పటికే రెడ్ క్రాస్ కు దాదాపుగా 34సార్లు పైగా రక్తదానం చేశారని తెలిపారు. గత పదేళ్ళుగా నియోజకవర్గ పరిధిలో ఎవరు చనిపోయినా అంత్యక్రియల ఖర్చు అందిస్తున్నారని అన్నారు. మక్తల్ నియోజకవర్గ పరిధిలో చనిపోయిన వారి బాడీల కోసం ఫ్రీజర్ లను ఉచితంగా అందిస్తున్నారని గుర్తు చేశారు. ఆసుపత్రిలో ఉన్న వారికి భరోసా కల్పించడంలో గానీ.. అన్ని విధాలుగా ముందంజలో ఉన్నారని.. ఇలాంటి వారికి గౌరవ డాక్టరేట్ చాలా చిన్నదని.. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు వాకిటి శ్రీహరి గారికి దక్కాలని మనసారా ఆకాంక్షించారు. కార్యక్రమంలో కట్ట సురేష్ కుమార్ గుప్తా, బి.గణేష్ కుమార్, వల్లంపల్లి లక్ష్మణ్, గొల్లపల్లి నారాయణ , చెన్నయ్య సాగర్ ,ఏ. రవికుమార్, మందుల నరేందర్, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, కున్సీ నాగేందర్ , కావలి తాయప్ప ,వాకిటి శ్యామ్, గద్వాల్ రవి, కావలి ఆంజనేయులు, అబ్దుల్ రెహమాన్, మహమ్మద్ నూరుద్దీన్, ఫయాజ్, ఉస్మాముద్దీన్, పెద్దింటి మల్లేష్ బహదూర్, మెకానిక్ రాము ,దండు వెంకట్ రెడ్డి , బోయ నరసింహ ,మంజూరు ఇలాహి,అఫ్రోజ్, పీర్ పాషా, రత్న కుమార్ ,బండారి శేఖర్, ఆనంపల్లి రమేష్, శేఖర్, నర్సింలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు

### - సన్మానించిన విశ్రాంత పిఈటి బి.గోపాలం



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు, సంగారెడ్డి జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 3 నుండి 5 వరకు నారాయణఖేడ్ లో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ బాలబాలికల షూటింగ్ బాల్ పోటీలలో జిల్లా బాలికల జట్టు తరఫున, మండల పరిధిలోని సంగంబండ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినులు కౌసల్య, భూమిక, వైష్ణవి ,మనుష, ఐశ్వర్య పాల్గొని ,అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటి కౌసల్య జాతీయస్థాయి జూనియర్స్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు, రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం సమాచారం ఇచ్చినట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ ,పిఈటి శ్రీలత శనివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయి షూటింగ్ బాల్ జూనియర్స్ పోటీలకు ఎంపికైన కౌసల్య నవంబర్ 27 నుండి 30 వరకు వెస్ట్ బెంగాల్ కలకత్తాలో జరుగు జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో తెలంగాణ బాలికల జట్టు తరఫున ఆడుతుందని ప్రిన్సిపాల్ చంద్రకళ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ తెలిపారు. శనివారం గురుకుల పాఠశాలలో జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన కౌసల్యను, తెలంగాణ జట్టు బాలికల జట్టు కోచ్ గా వెళ్లిన పాఠశాల పి ఈ టి శ్రీలతను, వేదవతిని ,ప్రిన్సిపాల్ చంద్రకళను, రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న క్రీడాకారిణులను రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు విశ్రాంత పిఈటి బి. గోపాలం ప్రశంసా పత్రాలు, శాలువలతో,మెడల్స్ అందజేసి ఘనంగా సన్మానించారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన కౌసల్యను, పిఈటిలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. ఐలయ్య, ఉపాధ్యక్షుడు బి.గోపాలం, ప్రిన్సిపల్ చంద్రకళ, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేబోరా మార్క్సిన్, ప్రియాంక, శారద, నందిని, బయోలా, భాగ్యమ్మ, తిరుపతమ్మ, విద్యార్థి నులు పాల్గొన్నారు.

# ఈ-కుబేర్ వ్యవస్థను రద్దు చేసి పెండింగ్ బిల్లులు అన్నీ వెంటనే మంజూరు చేయాలి

### - పీఆర్టీయూ తెలంగాణ డిమాండ్

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ, ఉద్యోగులకు సంబంధించిన సాధారణ భవిష్య నిధి పాక్షిక ఉపసంహరణ బిల్లులను, కాలపరిమితి పూర్తి అయి మెచ్యూరిటీ అయిన సాధారణ భీమా పథకం బిల్లులను, సరెండర్ బిల్లులు, ఉపాధ్యాయులు తమ మరియు తమ సంబంధీకుల వైద్య చికిత్సల నిమిత్తం చేసిన ఖర్చుల బిల్లులు ఏడాదిపైగా ఈ కుబేర్ లో ప్రభుత్వ అనుమతికై వేచి ఉన్నాయని అధికారులు చెప్తున్నారు. ఈ ఈ-కుబేర్ వ్యవస్థ వల్ల ఉపాధ్యాయులు తాము దాచుకుని, ఇంటి నిర్మాణం లేదా రిపేరు, పిల్లల వివాహ ఖర్చుల కోసం దాచుకున్న సొమ్ము అవసరాల కోసం వాడుకొనేలా ఇవ్వకపోవడం వల్ల అధిక మిత్తీలకు అప్పులు తెచ్చి మిత్తీలు కట్టలేక, తమ బిల్లులు మంజూరు కాక ఇబ్బందులు పడుతున్నారని పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యామ్ బాబు, రమాకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి శని వారం ఓ ప్రకటనలో తెలిపారు. నవాబు పేట మండల ప్రధాన కార్యదర్శి గా రామకృష్ణ- శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్వీఎం సమావేశ మందిరంలో పీఆర్టీయూ తెలంగాణ నవాబుపేట మండల అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల శాఖ సర్వ సభ్య సమావేశంలో నవాబుపేట మండల ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్ మాట్లాడుతూ, ఈ-కుబేర్ వ్యవస్థ ను రద్దు చేసి వెంటనే పెండింగులో ఉన్న అన్ని బిల్లులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగుల బిల్లులకు గ్రీన్ ఛానెల్ ద్వారా ఎటువంటి ఆటంకాలు లేకుండా చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భూపతి సింగ్, జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్, నర్సింహులు, పాల్గొన్నారు.

## వీడిన నల్లమల మిస్సింగ్ మిస్టరీ

### - అదృశ్యమైన వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పజెప్పిన వంగూరు పోలీసులు





**వంగూరు మేజర్ న్యూస్ :** నల్లమల అడవిలో అదృశ్యమైన ఈదయ్య అనే వ్యక్తిని శనివారం కుటుంబ సభ్యులకు అప్పజెప్పినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. పూర్తి వివరాల ప్రకారం దేవరకొండ మండలం షేర్ పల్లి గ్రామానికి చెందిన ఈదయ్య అనే వ్యక్తి ఈ నెల 14వ తేదీన నల్లమల అటవీ ప్రాంతంలో అదృ శ్యం అయ్యారు. కుటుంబ సభ్యులు స్థానిక అమ్రాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. అక్కడి పోలీసులుగత నాలుగు రోజులుగా గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది. దీంతోపాటు నల్లమల్ల ప్రాంతంలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో నిఘా పెట్టడం జరిగింది. శనివారం వంగూరు పెట్రోల్ బంకు దగ్గర ఈదయ్య కనిపించడంతో సమాచారం తెలుసుకున్న ఎస్సై మహేందర్ సిబ్బందితో వెళ్లి ఈదయ్యను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించి సమాచారం అందజేసి అమ్రాబాద్ ఎస్సై ఖాద్రి సమక్షంలో కుటుంబ సభ్యులకు అప్పజెప్పడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. దీంతో నల్లమల మిస్సింగ్ మిస్టరీ వీడినట్లు అయ్యింది.

## ఆర్ఎస్ఎస్ కార్యవాహను సన్మానించిన సంఘ్ నాయకులు



**నారాయణపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారా యణపేట పట్టణ ఆర్ ఎస్ ఎస్ కార్య వాహాగా నియమితులైన డాక్టర్ డి.మదన్ మోహన్ రెడ్డి నీ శనివారం సంఘ్ పరివార్ నాయకులు సన్మానించారు.డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి ఇదివరకు సరస్వతి విద్యా సంస్థల అభివృద్ధికి కృషి చేశారు.ఈ తరుణంలో ఆయనను సంఘ్ కాత్యవాహాగా నియమించింది.ఎవాందర్భంగా బి జెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ్ పరీవార్ పెద్దలు కుంటి ఏళ్లపో, బాల్రాజ్, సీతారాములు, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా బీసీ పొలిటికల్ జేఏసీ మహేందర్ నాయుడు జన్మదిన వేడుకలు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలంలోని అజ్జకోల్ గ్రామానికి చెందిన బీసీ పొలిటికల్ జేఏసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్ నాయుడు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్ నాయుడుకు శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి , వడ్డే కృష్ణ, మాదేవన్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ విజయ్, శ్రీధర్ రెడ్డి, తోకల రవి, వడ్డే బాలస్వామి, రవీందర్ రెడ్డి, మనీ వర్ధన్ రెడ్డి, రాములు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విశ్రాంతి ఉద్యోగుల సమావేశం



**మదనాపురం మేజర్ న్యూస్ :** అమలాపురం మండలంలోని ఎస్బిఐ బ్యాంక్ లో బ్యాంక్ మేనేజర్ అశోక్ ఆధ్వర్యంలో ముఖ్యమైన సమావేశం నిర్వహించడం జరిగింది. 70 సంవత్సరాల లోపు పెన్షన్ వాళ్లకి ఇన్సూరెన్స్ తో పాటు ఏమైనా లోన్స్ కావాలనుకుంటే ఒక్కరోజులోనే ఇస్తామని బ్యాంక్ మేనేజర్ అశోక్ తెలియజేయడం జరిగింది. మేనేజర్ కువిశ్రాంతి ఉద్యోగులు సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మదనాపురం మండలాల విశ్రాంతి సంఘం అధ్యక్షులు రవీందర్ రెడ్డి,టీ కే కురుమన్న, ఎస్.కె కూర్మన్న, కొండారెడ్డి, మనివర్ధన్ రెడ్డి, ఆంజనేయులు, నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్‌కు ఘన సన్మానం

### - యాదవ బిడ్డకు అవకాశం ఇచ్చిన ఎంఎల్ఏ యెన్నం శ్రీనివాసరెడ్డికి ధన్యవాదాలు

### - యాదవ విద్యావంతుల వేదిక



**మహబుబ్ నగర్ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా ముడా చైర్మన్ గా ఎన్నికయిన యాదవ జాతి లక్ష్మణ్ యాదవ్ ను యాదవ విద్యావంతుల వేదిక తరుపున శనివారం ఘనంగా సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకని బాలు యాదవ్,అఖిల భారత యాదవ మహా సభ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ యాదవ్, గొర్రె కాపారుల సంఘం అధ్యక్షుడు శాంతన్న యాదవ్,యాదవ విద్యావంతుల వేదిక జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ జుర్రు నారాయణ యాదవ్, ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ యాదవ్, యాదవ సంఘం నాయకులు పెద్ద గొల్ల నర్సింలు యాదవ్ నారాయణ యాదవ్ పర్వతాలు యాదవ్ పెద్ద గొల్ల శ్రీనివాస్ యాదవ్ వెంకట్ రాములు యాదవ్ దేవరకద్ర ప్రధాన కార్యదర్శి బత్తుల మల్లేష్ యాదవ్, బూత్పూర్ మండల అధ్యక్షులు రాము యాదవ్, వెంకట్ రాములు యాదవ్, మనోహర్ యాదవ్, వెంకట్ యాదవ్ నరసింహ యాదవ్, మద్దిలేటి యాదవ్, రవి ప్రకాష్ యాదవ్, జగన్ మోహన్ యాదవ్, శివకుమార్ యాదవ్, నాగరాజు యాదవ్, శ్రీను యాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, లక్ష్మణ్ యాదవ్ ఎంతో అంకితభావంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు సుదీర్ఘకాలం పాటు పనిచేసినందుకు ఆయన అంకితభావానికి నిదర్శనంగా ఆయన సమర్థతను గుర్తించి ఈ యొక్క చైర్మన్ పదవి ను ఇవ్వడం జరిగిందని అభినందించారు. ఆయన అంకితభావంతో చిత్తశుద్ధితో పనిచేసే చేపట్టిన పదవికి వన్నెతెచ్చే విధంగా పనిచేయాలని ఆకాంక్షించినారు అదే విధంగా తన పదవీకాలంలో యాదవ సోదరులకు అవసరమైన సందర్భంలో చేయూతనిచ్చి యాదవ సంఘ పటిష్టతకు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. యాదవ బిడ్డ లక్ష్మణ్ యాదవ్ కు అవకాశం ఇచ్చినందుకు శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి కి మహబూబ్నగర్ జిల్లా శాసనసభ్యులు అందరికీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నేడు జరుగనున్న యాదవ సంఘం సమావేశానికి పెద్ద ఎత్తున యాదవులు హాజరు కావాలి యాదవ సంఘం భవిష్యత్తు కార్యాచరణను నిర్ణయించడానికి ఈరోజు స్థానిక జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘ భవనంలో నిర్వహించనున్న భవిష్యత్తు కార్యాచరణ సమావేశానికి జిల్లాలోని యాదవ మిత్రులు యాదవ ఉద్యోగులు యాదవ మేధావులు యాదవ నాయకులు హాజరై తగు సలహాలు సూచనలు ఇవ్వవలసిందిగా పిలుపు ఇచ్చారు. లక్ష్మణ్ యాదవ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి యాదవ సోదరులు హాజరు కావాలన్నారు. ఈనెల 23వ తేదీన స్థానిక జేజేఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న లక్ష్మణ్ యాదవ్ ముడా చైర్మన్ పదవి ప్రమాణ స్వీకార ఉత్సవానికి జిల్లాలోని యాదవ సంఘం నాయకులు ఉద్యోగులు మేధావులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## సైబర్ నేరాలు.. బాల్యవివాహాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు : ఎస్సై సి కురుమయ్య



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని పాతేర్చెడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, బాల్య వివాహాలపై స్థానిక ఎస్సై కురుమయ్య విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై కురుమయ్య మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండి లీడర్స్ లక్షణాలు పెంపొందించుకోవాలని, అలాగే తాను అనుకున్న లక్షణంపై ఇప్పటినుంచి దృష్టి సాధించాలని తెలిపారు. అదేవిధంగా సైబర్ నేరగాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సెల్ ఫోన్ వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఏలాంటి ఇబ్బంది ఎదురైనా 100కు ఫోన్ చేయాలన్నారు.సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేసి వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండకుండా బాల్య వివాహాలు జరిపిన,నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తప్పిదాలు జరగవని పేర్కొన్నారు.మరియు ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది. కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని లేదా 100 ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యలో ఉపాధ్యాయుల తర్వాత తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### - పాఠశాల ప్రధానోపాధ్యాయులు డీ .శేఖర్



**కృష్ణ మేజర్ న్యూస్ :** పిల్లలు చదువుల్లో రాణించాలంటే విద్యలో ఉపాధ్యాయుల తర్వాత తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్ సూచించారు. శనివారం మండలంలోని ముడుమాల్‌లో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల ,తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులచేత ప్రదర్శనలు, పాఠాలు చదివించారు. తల్లిదండ్రుల చేతుల మీదుగా ఉచిత దుస్తులు, టై, బెల్ట్ ,బ్యాడ్, ఐడి కార్డులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తల్లిదండ్రులు ప్రతి నెలలో ఉపాధ్యాయులు నిర్వహించే పేరెంట్స్ సమావేశాలకు తప్పనిసరిగా హాజరై భోదన తో పాటు విద్యార్థుల యొక్క చదువు సామర్థ్యాలు తెలుసుకోవాలన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు, వసతులు గురించి తల్లిదండ్రులకు వివరించారు. విద్యలో ఉపాధ్యాయులు తర్వాత తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమని, విద్యపట్ల వారు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. ఇంటిదగ్గర విద్యార్థులకు సెల్ ఫోన్లు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు హెచ్చరించారు. ప్రతి ఒక్క విద్యార్థిని పాఠశాలకు ప్రతి రోజు పంపించాలని తల్లిదండ్రులు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. శేఖర్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, ఉపాధ్యాయులు భారతి, అస్మానిసాత్, మహేశ్వరి, రవికుమార్, నిజగుణ శివయోగి, అంజప్ప ,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు శాంతప్ప, రమేష్, రామప్ప, తమ్మప్ప, పార్వతి ,చిన్న రెడ్డి, లక్ష్మన్న, గుంటేప్ప, మహిబూబ్, మైనోద్దిన్, బసన్న, సర్వీస్ పర్సన్స్ సోఫీ, శివమ్మ, మధ్యాహ్న భోజన సిబ్బంది పద్మమ్మ, నర్సమ్మ, చాంద్ బీ, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు.ను సన్మానించిన కోన రాజశేఖర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా నియమితులైన ఎండి.ఫారుక్ అలీ.మరియు వీరప్పయ్య స్వామి దేవస్థాన చైర్మన్ గా నియమితులైనటువంటి బీసు నరసింహ రెడ్డి కోన రాజశేఖర్. శనివారం నాడు. వారినీ కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసరు. అనంతరం వారు మాట్లాడుతూ దేవరకద్ర పట్టణ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎండి ఫరూక్ అలి కృషి చేయాలని కోరుతూ అదేవిధంగా వీరప్పయ్య స్వామి టెంపుల్ చైర్మన్ గా నియమితులైన బీసు నరసింహ రెడ్డి ఆలయ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అని వరు తెలిపారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం..

**- 55 మంది విద్యార్థులతో రాంగ్ రూట్లో పాఠశాల బస్సు**
**- భయభ్రాంతులకు గురవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు**
**- బస్సు డ్రైవర్.. పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**
**- పాఠశాల బస్సుకు ఫైన్ వేశాం..**
**- రాజాపూర్ ఎస్ఐ రవి నాయక్**





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** జడ్చర్ల పట్టణంలోని ఉదయ్ మెమోరియల్ పాఠశాల బస్సు డ్రైవర్.. పాఠశాల యాజమాన్యం చిన్నారి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని.. 50 కి పైగా విద్యార్థులను బస్సులో ఎక్కించుకొని రద్దీగా ఉండే జాతీయ రహదారిపై శనివారం ముదిరెడ్డిపల్లి నుండి పోలేపల్లి వైపు బస్సు రాంగ్ రూట్లో వెళ్లడంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు. జడ్చర్ల నుండి రాజాపూర్ మండలానికి వస్తున్న పాఠశాల బస్సు మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి విద్యార్థులను తీసుకొని జడ్చర్ల పట్టణంలోని మెమోరియల్ పాఠశాలకు వెళుతుంది. విద్యార్థులను ఎక్కించుకొని పాఠశాల బస్సు ఇలా జాతీయ రహదారిపై వ్యతిరేక మార్గంలో వెళ్లడం సరైనది కాదని... ఆ పాఠశాల బస్సు డ్రైవర్ పై పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు రాజాపూర్ పోలీసులకు సమాచారం అందించారు. పాఠశాల బస్సుకు ఫైన్ వేశాం. రాజాపూర్ ఎస్ఐ రవి నాయక్ బస్సులో విద్యార్థులను ఎక్కించుకుని జాతీయ రహదారిపై వ్యతిరేక మార్గంలో వెళ్తున్న ఉదయ్ మెమోరియల్ పాఠశాల బస్సుకు ఫైన్ వేశామని.. అలాగే పాఠశాల యాజమాన్యంతో మాట్లాడాలని... వ్యతిరేక మార్గంలో బస్సును నడిపిన డ్రైవర్ ఇక్బాల్ ను హెచ్చరించినట్లు ఎస్ఐ రవి నాయక్ తెలిపారు. మరో మారు జాతీయ రహదారిపై వ్యతిరేక మార్గంలో పాఠశాల బస్సు కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని పాఠశాల యాజమాన్యం.. బస్సు డ్రైవర్ ను హెచ్చరించినట్లు ఈ సందర్భంగా ఎస్ఐ రవి నాయక్ సూర్య ప్రతినిధితో తెలిపారు.

## ఆలయా నిర్మాణానికి పదివేల రూపాయలు వితరణ



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం రాయిచూర్ వెళ్లే రోడ్డు పక్కన నిర్మిస్తున్న సరస్వతి దేవాలయ నిర్మాణం కోసం కమిటీ సభ్యులు అయిన దుబాయ్ రాములు కు మాజీ ఎంపీటీసీ సూరిటి సుజాత శ్రీనివాసులు పదివేల రూపాయలు అందజేయడం జరిగింది.

## తమ పిల్లలను ప్రతిరోజు పాఠశాలలకు పంపించాలి..



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు పంపించి వారు విద్యలో రాణించేలా చూడాలని జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలేషన్ కో ఆర్డినేటర్ యుగంధర్ అన్నారు. శనివారం మండల విద్యాధికారి నరసింహతో కలిసి మండలంలోని కల్వరాల జడ్పిఎచ్ఎస్. సంగినేనిపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ కమిటీ సమావేశలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి. విద్యార్థుల ప్రగతికి సంబందించి చర్చించడం జరిగింది. తల్లిదండ్రుల ఎదుటే తరగతుల వారిగా విద్యార్థుల ప్రగతిని గుర్తించి ప్రతిభ గల విద్యార్థులను అభినందించడం జరిగింది. సోమవారం నుండి జరిగే సమ్మెటివ్ అసస్మెంట్ పరీక్షలకు విద్యార్థులను సన్నదం చేయాలనీ ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల సిబ్బంది. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆపదలో ఉంటే ఆదుకునే ఆపద్బాంధవుడు బస్వరాజ్



**కృష్ణ మేజర్ న్యూస్ :** పేద ప్రజలు ఆపదలో ఉంటే ఆదుకునే ఆపద్బాంధవుడు వాకిటి బస్వరాజ్ అని సినియార్ కాంగ్రెస్ నాయకులు నర్సింహ రెడ్డి అన్నారు. బసవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెయ్యి మందికి పైగా రక్తదానం చేయించి రోగులకు ప్రాణదాత అయినా ట్రస్ట్ వ్యవస్థాపకులు వాకిటి బస్వరాజ్ ను శనివారం మండలంలో ఉమ్మడి మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. బ్లడ్ అవసరం ఉందని చెబితే చాలు తన సొంత ఖర్చులతో బ్లడ్ గ్రూప్ వారిని తీసుకువెళ్ళి అందించే సేవగుణం బస్వరాజ్ సొంతమన్నారు. మూడు సంవత్సరాల వ్యవధిలోనే వెయ్యి మందికి రక్తదానం చేయించిన ఘనత బసవ చారిటబుల్ ట్రస్ట్ దే అని కొనియాడారు. సమాజానికి చేస్తున్న సేవను గుర్తించి బస్వరాజు ను సహాయ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న సందర్భంగా కాంగ్రెస్నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బ్లడ్ డొనేషన్,పేదలకు ఆర్థిక సహాయం,పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం బాధ్యత తీసుకొని సహాయం చేయించడం చాలా సంతోషకరమన్ని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాల్ దాస్ వేణుగోపాల్, వాకిటి వాబయ్య, టప్ప రమేష్,కె. కృష్ణయ్య, పి. రవి,బ్యాగరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలపై ఉగ్రవాద దాడులను అరికట్టాలి

**- పేటలో బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిరసన**



**నారాయణపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయాల పై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని వి హెచ్ పి బజరంగ్దళ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హిందు దేవాలయాల పై జరుగుతున్న దాడులకు నిరసనగా శనివారం వి హెచ్ పి, భజరంగ్ దళ్ నేతలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ మేరకు గౌడుగుగేరి హనుమాన్ మందిర్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడినుండి సావర్కర్ చౌరస్తా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం మందిరాలపై దాడులకు దిగుతున్న దుండగులను కఠినంగా శిక్షించాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తీవ్రవాదాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో వరుసగా దేవాలయాలపై దాడులు జరుగుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ కనీసం స్పందించకపోవడం హిందూ వ్యతిరేక శక్తులను ప్రోత్సహించడమేనని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు కక్కుర్తి పడి హిందూ దేవాలయాలు ధ్వంసం అవుతున్నాపట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని దుయ్యబట్టారు. స్వయంగా ముఖ్యమంత్రి వద్దే హోంశాఖ కూడా ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరించడం . శాంతిభద్రతలకు విఘాతం కలుగుతున్న కూడా పట్టించుకోకపోవడం చేతకానితనం అన్నారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ మందిరానికి ఆనుకొని ఉన్న మసీదు టెర్రరిస్టులకు అడ్డంగా మారిందన్నారు. విదేశాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా వచ్చి భాగ్యనగర్ లో అనేకమంది ఉగ్రవాదులు తిష్ట వేస్తున్న కూడా ఇక్కడినిఘవ్యవస్థపట్టించుకోకపోవడం అత్యంత దారుణం అన్నారు. మానసిక ఉల్లాసానికి సంబంధించిన శిక్షణ పేరుతో ఉగ్రవాదపు శిక్షణ కొనసాగిస్తున్న కూడా ఇప్పటివరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత హేయమన్నారు. ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్న మునావర్ జామ అనే టెర్రరిస్టును పట్టుకోవడంలో పోలీస్ యంత్రాంగం ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో దేవాలయలే లక్ష్యంగా హిందుత్వం పై దాడి జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలోని మసీదులలో తనిఖీలు నిర్వహించాలని, ఉగ్రవాదుల జాడ తెలుసుకొని కఠినంగా చర్యలు తీసుకోవాలని బజరంగ్ దళ్ నాయకులు డిమాండ్ చేశారు. పాత నగరం ఓల్డ్ సిటీలో ఇప్పటికే దాదాపు పలు దేవాలయాలు మాయమయ్యాయని, మిగిలిన దేవాలయాలను టార్గెట్ చేసుకొని రోజుకు రోజు యదేచ్చగా దాడమదులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని దేవాలయాలకు రక్షణ కల్పించాలని, ఈ విషయంలో దేవాదాయ శాఖ ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేవాదాయ ఆస్తులు, దేవుడి హుండీ పైనే కన్ను వేసిన దేవాదాయ శాఖ దేవుడి భద్రత, పవిత్రత విషయంలో చేతులెత్తేయడం దుర్మార్గమైన వ్యవహారమని ఖండించారు. దేవుడి ఆస్తులను కాజేసి దేవుడిని గాలికి వదిలేసే దేవాదాయ శాఖ తీరు అత్యంత హేయమని ఆక్షేపించారు. ఈ రాష్ట్రంలో టెర్రరిస్టు భావజాలం గల వ్యక్తులను పసిగట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ పట్టణ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ వడ్ల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు నర్సింలు ఉత్సవ కమిటీ అధ్యక్షులు డాక్టర్ రాంబాబు కార్యదర్శి రఘురామయ్య గారు బిజెపి పట్టణ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య , ఆధ్వర్యంలో పరిషత్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మెలగిరి కాంబ్లా రాము మేస్త్రి పల రఘు నీరటి వెంకటేష్ రాఘవేంద్ర మోహన్ పోషల్ సంతోష్ వీరేష్ వెంకటరమణ చైతన్ అరవింద్ కిషోర్ ఆకాష్ అనిల్ చరణ్ నరేష్ రవి రితీష్ రవి వర్మ పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ విద్యార్థిని సుస్మితకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసా

**- ట్విట్టర్ లో ఐజ యువకుడి పోస్ట్ కి స్పందించిన కేటీఆర్**
**- విద్యార్థిని చదువు కై పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్న కేర్ హాస్పిటల్స్ ఎండి డాక్టర్ చంద్రశేఖర్**



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఎంబిబిఎస్ విద్యార్థిని సుస్మితకు భరోసా కల్పిస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్లో ట్విట్ చేశారు. వెంకటాపురం గ్రామానికి చెందిన బుజ్జమ్మ భర్త దేవదాసు దంపతుల కూతురు సుస్మిత 2024 నీట్ లో ప్రతిభ కనబరిచి ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. కోర్సు పూర్తి చేసేందుకు తల్లిదండ్రుల ఆర్థిక స్తోమత లేక ఎంబీబీఎస్ సీటును వదులుకునేందుకు సిద్ధమవుతుండగా కొందరి పెద్దల ఆర్థిక సహాయ సహకారంతో ఫీజు చెల్లించారు. ఈ విషయం ట్విట్టర్లో విద్యార్థిని వివరాలను ఐజ యువకుడు కేటీఆర్ ను ట్యాగ్ చేస్తూ పోస్ట్ చేయడంతో శనివారం ఉదయం కేటీఆర్ రీ ట్విట్ చేస్తూ ఎంబీబీఎస్ విద్యార్థినికి అన్ని విధాలుగా అండదండగా ఉంటామని కేటీఆర్ ట్విట్ చేశారు. అనంతరం కేర్ హాస్పిటల్స్ ఎండి చంద్రశేఖర్ స్పందిస్తూ విద్యార్థినికి అయ్యే చదువు ఖర్చులు ఎంబిబిఎస్ పూర్తి అయ్యేంతవరకు కేర్ హాస్పిటల్ వారే చూసుకుంటారని భరోసా ఇచ్చారు. మానవత్వంతో ముందుకు వచ్చిన కేర్ హాస్పిటల్స్ వారికి కేటీఆర్ కి విద్యార్థిని తల్లిదండ్రులు గ్రామస్తులు కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## భూమాతను కాపాడాల్సిన బాధ్యత అందరిదీ : సిజిఆర్ ఫౌండర్ లక్ష్మారెడ్డి



**కృష్ణ మేజర్ న్యూస్ :** భవిష్యత్ తరాల కోసం భూమాతను కాపాడాల్సిన బాధ్యత అందరిదని సిజిఆర్ ఫౌండర్ లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ముడుమాల్ జడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు కున్సి జడ్పీ ఉన్నత పాఠశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ , ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎర్త్ క్లబ్ లీడర్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథుగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ ఫౌండర్ లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడారు పర్యావరణ పరిరక్షణలో భాగంగా పిల్లలందరూ భాగస్వాములై ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం అన్నారు. భావితరాలకు ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను వివరించారు. ప్లాస్టిక్ నివారణ మొక్కల రక్షణ , నీటి నిల్వ చేయడం వంటి అంశలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతకుముందు పాఠశాలలో ఉన్న పెద్ద చెట్టుకు మదర్ ట్రీగా నామకరణం చేసి పూజ కార్యక్రమం నిర్వహించి భూమాత పరిరక్షణ అంశాలపై విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఆనంతరం ముడుమాల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అధ్వర్యంలో 6 వ తరగతి నుండి 9 వ తరగతి విద్యార్థులను ఇద్దరు చొప్పున స్కూల్ ఎర్త్ క్లబ్ గా ఎన్నికుని కమిటీలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు నిజాముద్దీన్ , ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, నల్లే నరసప్ప, ఉపాధ్యాయ బృందం రమేష్ నర్సింహులు ,ఖాసీం ఆలీ, నరేందర్, ఉష ,సౌమ్య, మారెప్ప ,రియాజ్ మీనా, కుమారి, సిజిఆర్ జిల్లా ఇన్చార్జి రవి,ప్రోగ్రాం ఆఫీసర్ నాగేష్, లీడర్ లీడర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ధరణీ దరఖాస్తులను తక్షణమే పూర్తి చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ**



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** పెండింగ్ లో ఉన్న ధరణీ దరఖాస్తులను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి నారాయణ తహసీల్దార్లకు ఆదేశించారు. శనివారం అదనపు ఛాంబర్ ఛాంబర్ నందు అన్ని మండలాల తహసీల్దార్ల తో పెండింగ్ ధరణి దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ధరణి, ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్లకు ఆదేశించారు. మాడ్యూల్ 33 కు సంబంధించి పూర్తి చేయడం, ప్రొహిబిటెడ్ ల్యాండ్ దరఖాస్తులను, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. కుల, ఆదాయ సర్టిఫికేట్లు, ఓబీసీ సర్టిఫికేట్లపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. షాది ముబారక్, కళ్యాణి లక్ష్మి కు సంబంధించిన పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సీఎం గ్రీవెన్స్ ఫిర్యాదులను, ఎక్స్ సర్వీస్ మాన్, ఫ్రీడం ఫైటర్ కు సంబంధించిన నో అబ్జక్షన్ సర్టిఫికెట్స్ త్వరగా పరిశీలించి పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యాచరణను అన్ని మండలాల తహసీల్దార్లు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అందించిన అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశం లో ఆర్.డి.ఓ రామ్ చందర్, ఎ.ఓ వీరభద్రప్ప, అన్ని మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్రాబాద్ మండలానికి నూతన స్పెషల్ ఆఫీసర్ గా డాక్టర్ రజిని



**అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ :** ఈరోజు అమ్రాబాద్ మండలం నూతన స్పెషల్ ఆఫీసర్ గా డాక్టర్ రజిని ఏడి ఫిషరీస్ డిపార్ట్మెంట్ విధులలో చేరి బాధ్యతలు తీసుకోవడం జరిగింది ఆ సందర్భంగా మండల కార్యాలయ సిబ్బంది శాలువా బొకేలతో సన్మానించడం జరిగింది ఏజెన్సీ మండలమై నందున అన్ని రంగాలలో అన్ని వర్గాల వారికి మేలు చేసే విధంగా అధికారులందరూ కూడా పనిచేయాలని సిబ్బందితో జరిగిన సమావేశంలో తెలియజేయడం జరిగింది తదుపరి మండల హెడ్ క్వార్టర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల సందర్శించి అక్కడ ఉన్నటువంటి వసతులు సమస్యల గురించి తెలుసుకోవడం జరిగింది ముఖ్యంగా జూనియర్ కళాశాలలో తాగునీటి సమస్య ప్రహరీ గోడ నిర్మాణము ఉన్నదని వాటిని పరిష్కరించవలసిందిగా సిబ్బంది కోరడం జరిగింది ఉన్నత పాఠశాలను పాత వాటర్ ట్యాంక్ కూల్చిన సమయంలో సుమార20 మీటర్ల కాంపౌండ్ వాల్ కూలిపోయినది దానిని పునర్ నిర్మించాలని కోరినారు పాఠశాల పూర్తయిన తర్వాత గ్రామానికి చెందిన ఇతరు లు పాఠశాలలోకి వచ్చి అసాంఘిక కార్యకలాపాలు చేపట్టుతున్నట్లు ఇట్టి విషయంలో స్థానిక ఎస్సైకి సాయంకాలం వేళలో పెట్రోలింగ్ చేయుటకు ఎస్సై కి తెలపడం జరిగింది అంతేకాక మండలంలోని అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టుటకు సంబంధిత పంచాయతీ కార్యదర్శిలకు తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో కే వెంకటయ్య ఎంఈఓ బాలకిషన్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వేగ నియంత్రణ పాటిస్తూ వాహనం నడపాలి
## జిల్లా ఎస్పీ రావుల గిరిధర్




**వనపర్తి క్రైమ్. మేజర్ న్యూస్ :** పోలీస్ శాఖ గౌరవం, ప్రతిష్ట పెంచే విధంగా పోలీసుల వాహనాల నిర్వహణ ఉండేలా డ్రైవర్లు మరింత క్రమశిక్షణతో విధి నిర్వహణ చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎం.టి. విభాగం. శ్రీనివాస్ నేతృత్వంలో పోలీసు వాహనాల తనిఖీ వాహనాల డ్రైవర్లకు శిక్షణ, అవగాహన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ. డ్రైవర్లలంతా లైసెన్స్ కలిగి ఉండాలని, పోలీస్ శాఖ గౌరవం మీ చేతుల్లో ఉందనే విషయం గుర్తుంచుకుని, క్రమశిక్షణతో విధి నిర్వహణ చేస్తూ వాహనాల నిర్వహణ సక్రమంగా చేయాలని సూచించారు. వాహనాల నిర్వహణ సరిగా చూసుకున్న పోలీసు వాహన చోదకులకు ఎస్పీ ప్రశంసా పత్రాలు, రివార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ, రాందాస్ తేజవాత్, ఏ.ఆర్.అదనపు డిఎస్పీ, వీరారెడ్డి , వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పి, కృష్ణ కిషోర్, వనపర్తి సిఐ, నాగభూషణ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు ఎం.టి. విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి :
## ప్రధానోపాధ్యాయులు నల్లె శివరాజ్



**కృష్ణ మేజర్న్యూస్:** పిల్లల చదువుపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ఇంటి దగ్గర ప్రత్యేక శ్రద్ధ తీసుకొవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్ సూచించారు. శనివారం మండలంలోని కున్సి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. పిల్లలు తయారుచేసిన ప్రాజెక్టులను ప్రదర్శించి, చర్చించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించే పాఠ్యపుస్తకాలు, దుస్తులు, వర్క్బుక్స్లతో పాటు పౌష్టికరమైన మధ్యాహ్నం భోజనం అందిస్తున్నట్లు తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వివరించారు. విద్యాపరమైన వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రతి నెలలో నిర్వహించే పీటీఎం సమావేశంలో తల్లిదండ్రులు తప్పకుండా హాజరై ఉపాధ్యాయుల బోధనతో పాటు పిల్లలు చదవడం, రాయడం పఠన నైపుణ్యాలు తెలుస్తుందని వివరించారు. విద్యార్థులకు ఇచ్చిన ఇంటి పనిని తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇంటిదగ్గర పిల్లల చేత చేయించాలని సూచనలు, సలహాలు సూచించారు. విద్యార్థులకు మొబైల్ ఫోన్స్ ను ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులకు హెచ్చరించారు. ఆనంతరం సమావేశంలో పిల్లలను చదివించి పఠన సామర్థ్యాలను తెలుసుకున్ని పిల్లలతో గడిపిన సంతోషకరమైన అనుభూతుల గురించి తల్లిదండ్రులు చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లె శివరాజ్, ఉపాధ్యాయులు పద్మాలత, భాగ్య ,అనిత, సుప్రజ ,ప్రియాంక, శరణబసవ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గంజాయి, గుట్కా లాంటి నిషేధిత వస్తువుల రవాణాకు పాల్పడే వ్యక్తులపై నిరంతర నిఘా : ఎస్పీ

**- విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందిని సన్మానించి, ప్రశంసా పత్రాలు,రివార్డులు.**






**వనపర్తి క్రైమ్, మేజర్న్యూస్:** నేర విచారణ మరింత నవంర్ధవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీసు అధికారులంతా సమర్థవంతంగా పని చేయాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. ఈ నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులందరూ న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం జిల్లాలోని ఆయా పోలీస్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను క్లుప్తంగా పరిశీలన చేశారు. శాస్త్రసాంకేతిక ఆధారాలతో పకడ్బందీగా నేరాల్లో దర్యాప్తు చేసినప్పుడు అలాంటి దర్యాప్తును న్యాయస్థానాలు నమ్ముతాయని, నిందితులు చట్టం నుండి తప్పించుకోకుండా కఠిన శిక్షలు పడతాయని తెలిపారు, అలాంటప్పుడు నేరస్తుల్లో భయం పుడుతుందని,నేరం చేస్తే శిక్ష పడుతుందనే భయం నేరస్తులకు ఏర్పడుతుందని తెలిపారు. జిల్లాలో అన్ని పోలీస్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి,గుట్కా,మట్కా లాంటి నిషేధిత వస్తువుల రవాణాకు పాల్పడే వ్యక్తులపై నిరంతర నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం వారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. దొంగతనం కేసులలో నేరస్తులను పట్టుకొని చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. జిల్లా ప్రజలు సైబర్ క్రైమ్స్ బారినపడకుండా ఎప్పటికప్పుడు వారికి అవగాహన కల్పించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. అదేవిధంగా శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో కూడా ప్రజలలో పోలీసుశాఖపై మరింత నమ్మకం పెరిగేలా బాధ్యతగా విధులను నిర్వర్తించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. వర్టికల్స్ విధానంతో పోలీసులకు ఆయా విభాగాల్లో అప్పగించిన బాధ్యతను కచ్చితంగా అమలు చేయడానికి కృషి చేయాలని తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలలో %ఫూాం%. పర్యటించి ప్రజలకు సీసీ కెమెరాల గురించి అవగాహన, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. జిల్లాల, నేరాలు తగ్గుముఖం పట్టడానికి పరోక్షంగా సహకరించిన,పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతిభను గుర్తించిన ఎస్పీ ప్రతిభ కనబరిచిన విజేతలకు, ప్రతి ఒక్కరికి పేరు పేరునా,వారు చేసిన సేవలను కొనియాడుతూ, అభినందిస్తూ ప్రశంసా పత్రాలు, రివార్డులను, అందజేశారు, ప్రశంసా పత్రం,రివార్డులు అందుకున్న పోలీసు అధికారులు సిబ్బంది 1) డి సి ఆర్ బి, ఎస్సై, రవిప్రకాష్ 2) శ్రీరంగాపూర్ ఎస్సై, రామకృష్ణ 3)- సంజీవయ్య- హెడ్ కానిస్టేబుల్ వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ 4) జి 'మురళికృష్ణ %ూజ%-2333 ఐటి కోర్ కానిస్టేబుల్ 5) రాంగోపాల్ వర్మ %ూజ%- కానిస్టేబుల్ పానగల్ పోలీస్ స్టేషన్ 6) స్వామి %ూజ%-3199 సిసిఎస్, కానిస్టేబుల్. ఈ నేర సమీక్ష సమావేశంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ, రాందాస్ తేజవాత్, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు ,డిసిఆర్బి డిఎస్పి, కృష్ణ కిషోర్, సైబర్ క్రైమ్ డిఎస్పి, రత్నం, వనపర్తి సిఐ, నాగభూషణ్ రావు, ఆత్మకూర్ సిఐ శివకుమార్, జిల్లాలోని ఎస్సైలు పోలీసు సిబ్బంది ఉన్నారు.

## పెండింగ్ ఏరియర్స్ పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలి

**- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్**



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో పెండింగ్లో ఉన్న ఏరియర్స్ మరియు పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలని కోటి రూపాయల అవినీతిపై వెంటనే సమగ్ర విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ మరియు ఎమ్మెల్యే వెంటనే స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మెకు దిగడం జరిగిందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ అవినీతికి అడ్డాగా మారిందని కార్మికులకు ఇవ్వాల్సిన ఏరియర్స్ మరియు పెంచిన జీతాలు చెల్లించకుండా కార్మికుల యొక్క శ్రమలు దోచుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో డీజిల్ కుంభకోణం ,ఈ మధ్యకాలంలో జరిగిన వేతనాల కుంభకోణం ఏ కుంభకోణమైన అధికారులు ప్రోత్బలం లేనిది కోటి రూపాయల అవినీతి ఏ విధంగా జరిగిందని ఆయన ప్రశ్నించారు. నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో 100 మంది సిబ్బంది పనిచేస్తున్న వారికి వేతనాలు సరైన రీతిలో చెల్లించకుండా బోగస్ పేర్లు రాసి కార్మికులకు చెల్లించకుండా దోచుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. ఏరియర్స్ చెల్లించమంటే బడ్జెట్ లేదని కుంటి సాకులు చెబుతూ కాలం గడుపుతున్నారని ఆయన అన్నారు. కార్మికులు ఒక్కరోజు అనారోగ్యంతో పనికి రాకపోతే వారికి వారం రోజులు పనిష్మెంట్ ఇస్తూ వారి వేతనాలు కట్ చేస్తున్నారని ఆయన అన్నారు . అది కూడా కార్మికులకు చెల్లించే వేతనాలలో తరతమ బేధాలు ఉన్నాయని వారికి వేతనాలు చెల్లించే క్రమంలో తక్కువలు ఎక్కువ చెల్లించి వారి యొక్క కష్టాన్ని దోచుకుంటున్నారని ఆయన అన్నారు. కార్మికుల వేతనాల విషయంలో అందరికీ సమానంగా చెల్లించకుండా ఎవరికి నచ్చిన విధంగా వారు వేతనాలు చెల్లిస్తున్నారని ఇది ఎక్కడి పద్ధతి అని ఆయన అన్నారు.మున్సిపాలిటీలో పాలకవర్గం అదేవిధంగా కమిషనర్ బాధ్యతలు నిర్వహిస్తున్న మరి కోటి రూపాయల సొమ్మును కార్మికులకు రావాల్సిన ఏరియర్స్ పెంచిన విత్తనాలు ఎటువైపు వెళ్ళాయని ఆయన ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలోని ప్రధానమైన మున్సిపాలిటీలో అవినీతి పాల్పడుతూ కోట్ల రూపాయలు కాజేస్తున్న అధికారులపై అటు కలెక్టర్ గాని ఇటు ఎమ్మెల్యే గాని స్పందించకపోవడం సరైన చర్య కాదని పక్క జిల్లాలో ఒక లాగ వేతనం నాగర్ కర్నూల్ జిల్లాలో మరొక లాగా వేతనం చెల్లిస్తున్నారని ఇది ఏమి పద్ధతిని ఆయన అన్నారు. పర్మిషన్ల పేరుతో లైసెన్సుల పేరుతో వేలకు వేలు వసూలు చేసే మున్సిపల్ అధికారులు మున్సిపాలిటీలో కోటి రూపాయల బాగోతం జరుగుతున్న చూసి చూడనట్టు వ్యవహరించడం అధికారులు ఈ అవినీతికి సపోర్ట్ చేయడమేనని ఆయన అన్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికైనా కార్మికులకు రావాల్సిన పెండింగ్ ఏరియర్స్ పెంచిన వేతనాలు వెంటనే చెల్లించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య ఐద్వా జిల్లా కార్యదర్శి కే గీత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోపాస్ లక్ష్మణ్ మున్సిపల్ కార్మికులు భీముడు వెంకట్ రాములు శేఖర్ హుస్సేన్ భాను శంకర్ రమేష్ బాలరాజు కురుమయ్య భాష వెంకటయ్య బాలస్వామి కృష్ణయ్య ఎల్లమ్మ లక్ష్మమ్మ వెంకటమ్మ బాలమ్మ అలివేల కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టియుసిఐలో ఐయఫ్టియు విలీన సభను జయప్రదం చేయండి



**మక్తల్ మేజర్ న్యూస్ :** హైద్రాబాద్ లో నేడు జరిగే విలీన సభను జయప్రదం చేయాలని ఐ యఫ్ టి యు జిల్లా అధ్యక్షులు యస్ కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో ప్రైవేటు స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం ఐ యఫ్ టి యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యస్ కిరణ్ మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గంపై, ప్రభుత్వాల యజమానుల అణచివేత, దోపిడి పెరుగుతున్నది. కార్మిక వ్యతిరేక విధానాలు తీవ్రంగా ముందుకు వస్తున్నాయి. ఆర్థిక దోపిడీయే కాకుండా, మత ఉన్మాద దృక్పథంతో ఫాసిస్టు విధానాలతో మోడీ ప్రభుత్వం ముందుకు వస్తున్నది. కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నది. కార్మికవర్గ ఐక్యతకూ,సమిష్టి ఉద్యమానికి దేశవ్యాపిత సంఘ నిర్మాణానికీ ఐ యఫ్.టి యు పరితపించింది. నిర్దేశించుకున్న లక్ష్యాలతో కొనసాగే దేశవ్యాపిత కార్మిక సంఘం కోసం అన్వేషించింది. తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, బెంగాల్, బీహార్, ఢిల్లీ, పంజాబ్, తదితర 14 రాష్ట్రాలలో సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న టీయుసీఐ మన దృష్టికి వచ్చింది. టీయుసీఐ నాయకత్వంతో గత సంవత్సరం కాలంగా, అనేక దఫాలుగా చర్చించింది. ఉమ్మడి ప్రణాళికను ఆమోదించింది. దేశ వ్యాపిత నిర్మాణానికై ఐ ఎఫ్ టి యును, టీ యు సీ ఐ లో విలీనం చేయాలని ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర కమిటీ తీర్మానించింది. నేడు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే జనరల్ బాడీలో విలీన ప్రకటన చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. విలీన సభకు హాజరై విజయవంతం చేయాలని, కార్మిక వర్గాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఈసరి రమేష్, గోవిందు, రాఘు, అనిల్, రవి, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మిడ్జిల్ భూ అక్రమాలపై విచారణ చేయండి

- సూర్య పేపర్‌లో వచ్చిన అక్రమ భూ దందాపై వార్తాకు స్పందించిన ఎమ్మెల్యే
- జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి లేఖ






**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రం లో జీపీ ప్లాట్లుగా చేసి విక్రయించిన భూమిని మళ్లీ వ్యవసాయ భూమిగా చూపించి రిజిష్టర్ చేసిన వ్యవహారంపై దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు ఒక లేఖను రాసారు. మిడ్జిల్ మండలంలో 2007 లో ప్లాట్లుగా వేసి విక్రయించిన భూమిని ఇటీవల వ్యవసాయ భూమిగా చూపిస్తూ మళ్లీ రిజిష్టర్ చేసారంటూ శనివారం పత్రికల్లో,మీడియాలో "సూర్య పత్రిక" వచ్చిన కథనాలపై స్పందించిన అనిరుధ్ రెడ్డి ఈ విషయంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ను కోరారు. ఎమ్మెల్యే చొరవతో మాకు న్యాయం జరుగుతుంది అని బాధితులు పేర్కొన్నారు.

## విద్యార్థుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించరాదు

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యార్థుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించరాదని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలను ఆకస్మి తనిఖీ చేశారు, అధ్యాపకుల హాజరు పట్టిక, విద్యార్థుల క్లాసు రూములు, వంటశాల, బాత్రూములు, హాస్టల్ గదులను పరిశీలించారు, అనంతరం అధ్యాపకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, అధ్యాపకులు సమయపాలన పాటించాలని సూచించారు, విద్యార్థుల పట్ల ఎవరు అశ్రద్ధ వహించరాదని నాణ్యమైన విద్యను అందించాలన్నారు, విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించిన సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ బృందం



**నారాయణ పేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా అప్పంపల్లి దగ్గర నూతనంగా మెడికల్ కళాశాలను సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె. కాశీనాథ్ ఆధ్వర్యంలో డివిజన్ బృందం శనివారం సందర్శించింది. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రామ్ కిషన్ ను కళాశాల సిబ్బందిని కలవడం జరిగింది. ప్రభుత్వం కల్పించిన వసతులను పరిశీలించి మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు చేయడం మంచి పరిణామమాని ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తుంది అన్నారు. మెడికల్ కళాశాలలో అన్ని సౌకర్యాలు కల్పించిత్వరగావిద్యార్థులకు ,ప్రజలకు అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనీ కళాశాల ప్రిన్సిపల్ రామ్ కిషన్ ను కోరడం జరిగింది.కలశాల ఏర్పాటు వల్ల అత్యవసర వైద్య సేవలు 24 గంటలు అందటానికి అవకాశం ఉంటుందన్నారు ఏది ఏమైనా నూతనంగా నిర్మించిన కళాశాల ఈ ప్రాంతంలో ఏర్పాటుచేసి అడ్మిషన్ ప్రక్రియ పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మెడికల్ కళాశాల ఏర్పాటును స్వాగతిస్తూ,ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా శ్రమించిన అధికారులకు ప్రజాప్రతినిధులకు సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ నారాయణపేట డివిజన్ బృందం ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పీఓడ బ్లు రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి జిల్లా కార్యదర్శి బి.యాదగిరి, ఐఎఫ్టీయు జిల్లా కార్యదర్శి బి.నరసింహ, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.రాము, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ జిల్లా నాయకులు బాలు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో అట్టహాసంగా సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ

### -ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ




**నారాయణపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంత క్రీడాకారుల క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి ప్రపంచ స్థాయిలో విజేతలను చేసేందుకు సి.ఎంకప్ ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. శనివారం సాయంత్రం జిల్లా కేంద్ర సమీపంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి ప్రారంభించారు. అక్కడి నుంచి ప్రారంభమైన క్రీడాజ్యోతి ర్యాలీ జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తా వద్ద ముగిసింది. అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెలలో ప్రారంభం కానున్న సి.ఎం.కప్ క్రీడా పోటీలలో నారాయ ణపేట జిల్లా నుంచి క్రీడాకా రులు పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటాలని ఆమె ఆకాంక్షించారు. నవంబర్ మొదటి వారంలో సి.ఎంకప్‌క్రీడా పోటీలు గ్రామ, మండల, జిల్లా స్థాయిలోనిర్వహించడం జరుగుతుందని జిల్లాస్థా యిలో గెలుపొందిన క్రీడాకా రులతో హైదారాబాద్ లో రాష్ట్ర స్థాయి క్రీడలు నిర్వహి స్తారని ఆమె తెలిపారు. గ్రామాల్లో ఉన్న విద్యార్థుల క్రీడా సామర్థ్యాన్ని వెలికి తీసి ప్రపంచ స్థాయి విజేతలుగా నిలిపేందుకు ఈ క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. సీఎం కప్ ర్యాలీకి సంబంధించి ఈ నెల 21 న హైదరాబాద్ లో సెర్ మనీ ఉంటుందని ఆమె తెలిపారు. మన జిల్లాలో కొన్ని ప్రాంతాలలో క్రీడలకు చాలా పేరు ఉందని, రెజ్లింగ్ పోటీలలో ప్రతిభ చాటుతున్న విద్యార్థులు కూడా ఉన్నారని ఆమె చెప్పారు. ముఖ్యంగా క్రీడాకారులు ఎలాంటి సమస్యలు వచ్చిన వాటిని సానుకూలంగాపరిష్కరించుకుంటారన్నారు. జిల్లాకు చెందిన విద్యార్థులు తప్పకుండా ఈ క్రీడల్లో పాల్గొని నారాయణపేట కు రాష్ట్రస్థాయిలో పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆటలు ఆడటం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం, క్రీడా స్ఫూర్తి అలవడుతుందనీ తెలిపారు. ఆటలాడితే క్రీడా కోటలోకూడా ఉద్యోగాలు వస్తాయని హిందీ నానుడిని ఎస్పీ ఉదాహరించారు. సి.ఎం.కప్ క్రీడలను జిల్లాలోని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, మాజీ చైర్మన్ సరాఫ్ నాగరాజు, జిల్లా యువజన సర్వీసుల శాఖ సిబ్బంది సాయి కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, గురుకుల పాఠశాల విద్యార్థిని , విద్యార్థులు, క్రీడాకారులు భారీ సంఖ్యలో ర్యాలీ లో పాల్గొన్నారు.

# లింగాల పోలీస్ స్టేషన్లో దారుణం

### - యువకులకు గుండు కొట్టించిన ఎస్సై - అవమాన భారంతో యువకుడు ఆత్మహత్యాయత్నం - ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల పోలీస్ స్టేషన్లో అక్కడి ఎస్ఐ ఆటవిక చర్యకు పాల్పడ్డాడు .ఓ కేసులో స్టేషన్కు తీసుకువచ్చిన యువకులను గుండు గీయించడం జరిగింది .స్టేషన్కు తీసుకువచ్చిన యువకుల్లో ఒకరు చెదిరిన జుట్టును సరి చేసుకోవడంతో అహం దెబ్బతిన్న ఎస్ఐ వెంటనే వారికి గుండు గీయించాడు. ఈ ఘటన గత శనివారం జరగగా అందులో ఓ యువకుడు అవమాన భారంతో శుక్రవారం ఉదయం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు . పోలీసుల వత్తిడితో ఎస్సై దుశ్చర్యను కుటుంబ సభ్యులు బయటికి చెప్పుకోలేక పోయినట్టు తెలిసింది .అయితే ఉరి వేసుకున్న యువకుడి సంబంధించిన సమాచారం శుక్రవారం రాత్రి ఆ నోట ఈ నోట బయటపడి శనివారం విషయం వెలుగులోకి వచ్చింది .ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి .నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల పెట్రోల్ బంక్ వద్ద గొడవ జరిగింది దానికి సంబంధించి పెట్రోల్ బంక్ వారు ముగ్గురు యువకులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఎస్సై జగన్ ఆ ముగ్గురి యువకుల్ని స్టేషన్కు తీసుకువచ్చారు అందులో ఓ యువకుడు చెదిరిన తన జుట్టును దువ్వుకోవటంతో ఎస్సై అహం దెబ్బతింది. వెంటనే స్టేషన్లోని ముగ్గురు యువకులకు గుండు గీయించాడు ఈ విషయాన్ని ఎక్కడ బయట పెట్టొద్దని పెడితే ఇతరత్రా కేసులు బనా ఇస్తామని కుటుంబ సభ్యులను బెదిరించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి.ఈ క్రమంలో విషయం గుట్టుగా ఉండిపోయింది .ఇది ఇలా ఉండగా గుండు గీయించుకున్న యువకులను తోటి మిత్రులు అదోరకంగా మాట్లాడుతుండడంతో అవమానంగా భావించారు .ఇందులో ఒక యువకుడు తాను తప్పు చేయకుండా గుండు గీయించారని అవమానభారంతో ఇంట్లో తల్లిదండ్రులతో వాదనకు దిగారు పోలీస్ స్టేషన్లో ఎస్సై ని ఎందుకు ప్రశ్నించడం లేదని అడిగినట్టు తెలిసింది ఈ క్రమంలో శుక్రవారం ఉదయం ఇంట్లోనే ఉరి వేసుకున్నాడు గమనించిన కుటుంబ సభ్యులు నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకువచ్చారు ఈ విషయాల్లో బాధిత యువకుడి తల్లి హేమలత మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో తన కుమారుడికి గుండు కొట్టించడం వల్ల అవమానానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డట్లు వెల్లడించంగా ఆసుపత్రిలో తల్లి స్టేట్మెంట్ వైరల్ కావడంతో ఆసుపత్రి పరిసరాల్లో కనిపించనితండ్రి సుధాకర్ ఎస్సై ది ఇందులో ఎలాంటి తప్పు లేదంటూ ఓ వీడియో రికార్డ్ చేసి సోషల్ మీడియా ద్వారా వైరల్ చేశాడు. కన్నతల్లి ఒక మాట కన్నతండ్రి మరొక మాట ఇలా వైవిధ్యమైనటువంటి అభిప్రాయాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఇందులో ఏదైనా ఒత్తిడి ఉందా అన్న ప్రశ్న ఉదయిస్తున్నది. ప్రధానంగా యువకులు ఏదైనా తప్పు చేసి ఉంటే వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాల్సి ఉంది అలా కాకుండా ఎస్సై చట్టాన్ని ఉల్లంఘించి ఆటవిక న్యాయం లా యువకుల కు గుండు కొట్టించడం వివాస్పదంగా మారింది ఈ విషయంలో పోలీస్ అధికారులు స్పందించడం లేదు. ఎస్సై చట్టాన్ని ఉల్లంఘించాడన్న విషయంలో ఎలాంటి సందేహాలు లేవు స్పష్టంగా కనిపిస్తున్న లింగాల ఎస్సై పై చర్యలు తీసుకుంటారా లేక సమర్థిస్తారా? కుటుంబ సభ్యులతో స్టేట్మెంట్లు ఏమైనా తారుమారు చేసే కార్యక్రమం చేపడతారా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

## రైతు బీమా చెక్కు అందజేత



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కె.టి దొడ్డి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన రైతు రాథయ్య అనారోగ్యం తో మరణించగా భార్య అరుణమ్మ కు ప్రభుత్వం తరుపున రైతు బీమా ఆర్థిక సాయం రూ.5లక్షలు మంజూరైంది. శనివారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తమ క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, కౌన్సిలర్ మురళి,మాజీ సర్పంచ్ ఆంజనేయులు, నాయకులు గోపి, కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456